AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

People's voice
www.aakshitha.com
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary



BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321


epaper.aakshitha.com
akshithanews | akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 17 | బుధవారం 16, అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8, + ట్యాబ్ 8 వెల : రూ.5.00

# దేశ భద్రతకు రాడార్ కీలకం

- రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్ ముందు
- దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకం
- రాడార్ కేంద్రానికి శంకుస్థాపనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్
- రక్షణ వ్యవస్థ పటిష్టం చేసుకోవడంలో ముందున్నాం
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

వివరాలు 2లో..





**వికారాబాద్, అక్షిత బ్యూరో :**

పార్టీలు వేరైనా దేశాభివృద్ధిలో అందరూ కలిసి ముందుకెళ్లాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వు ఫారెస్టులో రాడార్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో రక్షణ మంత్రి ప్రసంగించారు. అబ్దుల్ కలాం జయంతి నాడు వీఎల్ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రాజెక్టుకు ఏర్పాటుకు అన్ని విధాలా అండగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. రక్షణరంగ పరికరాల తయారీలో హైద రాబాద్‌కు గొప్ప పేరుందని, దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారిందన్నారు. దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకమన్నారు. కమ్యూనికేషన్ విషయంలో ఈ కమాండ్ సెంటర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. కమ్యూనికేషన్ విషయంలో భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలి. సాంకేతికయుగంలో కమ్యూనికేషన్ అనేక రకాలుగా ఉపయోగ పడుతుంది. కమ్యూనికేషన్ రంగంలో పావురాలు, గుర్రాల నుంచి ఇక్కడి వరకు వచ్చాం. తపాలా వ్యవస్థను అనేక ఏళ్లుగా వినియోగించుకున్నాం.

## రాడార్ కేంద్రం ఏర్పాటుపై రాజకీయమా

### కెటిఆర్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణకు గర్వకారణమైన రాడార్ ప్రాజెక్టుపై భారాస, కేసీఆర్ కుటుంబం బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మండిపడ్డారు. భారాస అధికారంలో ఉన్నప్పుడే దీనికి సంబంధించిన జీవోలు ఇచ్చారని గుర్తుచేశారు. భారాస అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొక మాట మాట్లాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేవీ రాడార్ స్టేషన్‌కు సహకరించాల్సింది పోయి వ్యతిరేకంగా పోరాటం చేస్తామంటున్నారని విమర్శించారు. దేశ భద్రత, సమగ్రతకు వ్యతిరేకంగా పోరాటం చేస్తారా..? అని నిలదీశారు. రక్షణ శాఖకు సంబంధించిన షిప్స్‌ను కమ్యూనికేట్ చేసే రాడార్ వ్యవస్థను ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణకు ఎంతో పేరు వస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు జిల్లా అటవీ శాఖ నుంచి కేంద్ర పర్యావరణ శాఖ వరకూ అన్ని అనుమతులు పొందిందని చెప్పారు.

## గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్

పలు పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు

2

## ఎపిలో ప్రజలకు సేవ చేయలేరా



వివరాలు 2లో..

## రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు



## రాష్ట్రంలో చిత్తవుతున్న పత్తి రైతు



పేజీ 2లో

- ప్రభుత్వ తీరుపై కెటిఆర్ విమర్శలు

పత్తి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కారు చెలగాటం ఆడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న పెట్టుబడి సాయం అందించేలేదు, నేడు కష్టపడి పండించిన పంటను పంటను కొనుగోళ్లు చేయరా అని ప్రశ్నించారు.

## కలిసి ముందుకు వెళ్లండి

### మెదక్ నేతలతో పిసిసి చీఫ్ మహేశ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నియోజకవర్గ ఇంచార్జిలు భేషజాలకు పోకుండా సమన్వయంతో పనిచేయాలని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. గాంధీభవన్ లో మెదక్ ఉమ్మడి జిల్లా నాయకుల సమావేశంలో పీసీసీ చీఫ్ మాట్లాడారు. పార్టీలో క్రమశిక్షణ అనేది చాలా కీలకమని, దీనిని ఉల్లంఘిస్తే ఊరుకునేది లేదని హెచ్చరిక చేశారు. స్థానిక సంస్థల, ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతి



ష్టాత్మకంగా తీసుకోని, కష్టపడి పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ స్కీంలను జనాల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఉమ్మడి మెదక్? జిల్లాలో గ్రౌండ్? లెవల్?లో పార్టీ కోసం నాయకులంతా మరింత గట్టిగా పనిచేయాల న్నారు. నియోజకవర్గ ఇంచార్జిలు అందరినీ కలుపుకొని పోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు.

## ప్రజావాణికి 406 దరఖాస్తులు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొ త్తం 406 దరఖాస్తులు అందాయి. గృహనిర్మాణ శాఖ కు సంబంధించి 174, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 38, విద్యుత్ శాఖ కు సంబంధించి 38, మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 34, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణా భివృద్ధి శాఖకు సంబంధించి 30, ఇతర శాఖలకు సంబంధించి 92 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణా ళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## నేడు బిఆర్ఎస్ పార్టీ కీలక భేటీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఈ నెల 16న తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కీలక సమావేశం జరగనుంది. జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం కానున్నారు. హైడ్రా, మూసీ సుందరీకరణపై చర్చించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా హైడ్రా, మూసీ సుందరీకరణ విషయంలో బీఆర్ఎస్ పార్టీ తమ కార్యాచరణను ప్రకటించే అవకాశం ఉంది.ఇక మూసీ సుందరీకరణ పేరిట వేల కోట్లు దొబ్బేందుకు యత్నిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ నిప్పులు చెరుగుతున్న విషయం తెలిసిందే. ఢిల్లీకి మూటలు పంపేందుకు మూసీ నది పరివాహక ప్రాంత ప్రజలను బలి చేస్తారా..? అంటూ రేవంత్ సర్కార్‌ను బీఆర్ఎస్ పార్టీ నిలదీస్తూనే ఉంది. అంబర్‌పేట, హైదర్షాకోట్, కొత్తపేట వంటి ప్రాంతాల్లో బీఆర్ఎస్ నేతలు పర్యటించి, మూసీ బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. హైడ్రా, మూసీ బాధితులు వందల సంఖ్యలో తెలంగాణ భవన్‌కు చేరుకుని తమ గోడును వెల్లబోసుకున్నారు.

## మరో రెండు రాష్ట్రాలకు మోగిన ఎన్నికల నగారా

జార్ఖండ్, మహారాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికలు



పేజీ 2లో

## ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లు



- దేశీయంగా డేటా భద్రంగానే ఉంటుంది
- టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీని ప్రారంభించిన మోడీ

పేజీ 2లో

నాలుగేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీ-2024 ఈవెంట్ ఈ ఏడాది ఢిల్లీలో అట్టహాసంగా మొదలైంది. ఈ ఈవెంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు.

# రాష్ట్రంలో చిత్తవుతున్న పత్తి రైతు

## ప్రభుత్వ తీరుపై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పత్తి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కారు చెలగాటం ఆడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న పెట్టుబడి సాయం అందించేలేదు, నేడు కష్టపడి పండించిన పంటను పంటను కొనుగోళ్లు చేయరా అని ప్రశ్నించారు. మార్కెట్‌కు దిగుబడి వచ్చినా సీసీఐ కేంద్రాలు ఎక్కడన్నారు. ఇందిరమ్మ రాజ్యమని చెప్పి దళారుల రాజ్యం తెస్తారా అని నిలదీశారు. బడే భాయ్ రాష్ట్రంలో పత్తి రైతుకు పట్టాభిషేకం చేస్తుండగా, ఛోటా భాయ్ పాలనలో మాత్రం పత్తి రైతు చిత్తవుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుజరాత్‌లో పత్తికి మద్దతు ధరకు మించి రూ.8,257 ఇస్తున్నారని, మరి తెలంగాణలో రేతుకు చెల్లిస్తున్నది కేవలం రూ.5 వేలేనా అని ప్రశ్నించారు. రెండేండ్ల క్రితం పత్తి ధర రూ.10 నుంచి రూ.15 వేలు పలికిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ అనర్థం ఏమిటని ఎక్స్ వేదిగా ఫైర్ అయ్యారు. 'బడా భాయ్ రాష్ట్రంలో పత్తి రైతుకు పట్టాభిషేకం. ఛోటా భాయ్ పాలనలో మాత్రం పత్తి రైతు చిత్తు. గుజరాత్ లో మద్దతు ధరకు మించి రూ.8,257 రేటు. మరి తెలంగాణలో పత్తి రైతుకు కేవలం రూ.5 వేలేనా?. మార్కెట్ కు దిగుబడి వచ్చినా సీసీఐ కేంద్రాలెక్కడ?. ఇందిరమ్మ రాజ్యమని దళారుల రాజ్యం తెస్తారా?. రెండేళ్ల క్రితం పత్తికి 10 నుంచి 15 వేల ధర. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏమిటీ అనర్థం?. నిన్న పెట్టుబడి సాయం అందించలేదు.. నేడు కష్టించి పండించినా కొనుగోళ్లు చేయరా..? పత్తి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కారు చెలగాటం. ముందుచూపు లేని ముఖ్యమంత్రి వల్లే ఈ అన్యాయం.' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్

## పలు పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. వివిధ కారణాలతో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై హైకోర్టులో అభ్యర్థులు పలు పిటిషన్‌లు దాఖలు చేశారు. మంగళవారం ఉదయం ఈ పిటిషన్లపై హైకోర్టులో విచారణకు వచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై దాఖలైన రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. గ్రూప్ 1లో తప్పుడు ప్రశ్నలను తొలగించాలని ఒక పిటిషన్ దాఖలవగా.. ప్రిలిమినరీ కీ లో తప్పులు ఉన్నాయని, కీ ని రీ నోటిఫికేషన్ చేయాలని మరో పిటిషన్‌ను అభ్యర్థులు దాఖలు చేశారు. తప్పుడు ప్రశ్నలు తొలగించి మళ్లీ మెరిట్ జాబితాను విడుదల చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ పిటిషన్ల పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. త్వరలో గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరగబోతున్నాయని ఈ సమయంలో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే మెయిన్స్ విద్యార్థులు నష్టపోతారని టీజీపీఎస్సీ కోర్టుకు తెలియజేసింది. ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు పిటిషన్‌లను కొట్టివేసింది. దీంతో ఈనెల 21 నుంచి గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరుగనున్నాయి. మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు ఈ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షలను హెచ్ఎండీఏ పరిధిలో నిర్వహిస్తున్నారు. హాల్‌టికెట్లు పరీక్ష ప్రారంభమయ్యే ఒక రోజు ముందు వరకు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. మెయిన్స్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్నాయి. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాల ముందుగా పరీక్ష హాల్‌లోకి చేరుకోవాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అభ్యర్థులను అనుమతించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత వచ్చే వారిని అనుమతించబోమని స్పష్టంచేశారు. మెయిన్స్‌లో భాగంగా ప్రతి అభ్యర్థి ఆరు పేపర్లకు సంబంధించి పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

# ఎపిలో ప్రజలకు సేవ చేయలేరా

## క్యాట్‌ను ఆశ్రయించిన ఐఎఎస్‌లకు ప్రశ్న?

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఎపిలో ప్రజలకు సేవ చేసేందుకు ఉన్న ఇబ్బంది ఏమిటని ఐఎఎస్ అధికారులను క్యాట్ ప్రశ్నించినట్లు సమాచారం. రాష్ట్ర పునర్విభజన సందర్భంగా జరిగిన కేటాయింపుల ప్రకారం ఆయా రాష్ట్రాలకు వెళ్లాలంటూ ఈ నెల 9న కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ ఐఎఎస్ అధికారులు వాకాటి కరుణ, కె.ఆమ్రపాలి, ఎ.వాణీప్రసాద్, డి.రొనాల్డ్‌రాస్, జి.సృజనలు కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్(క్యాట్)ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ చేపట్టిన క్యాట్ కీలక వ్యాఖ్యలు చేసినట్టు సమాచారం. ఏపీలో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి చోటుకు వెళ్లి వారికి సేవ చేయాలని మీకు లేదా? ఐఏఎస్‌ల కేటాయింపులపై డీవోపీటీకి పూర్తి అధికారాలు ఉన్నాయి. స్థానికత ఉన్నప్పటికీ స్వాపింగ్ చేసుకునే అవకాశం గైడ్‌లైన్స్‌లో ఉందా? అని క్యాట్ ప్రశ్నించింది. వన్ మ్యాన్ కమిటీ సిఫారసులను డీవోపీటీ పట్టించుకోవడం లేదని ఐఏఎస్ అధికారుల తరఫు న్యాయవాది క్యాట్ దృష్టికి తెచ్చారు. సింగిల్‌మెన్ కమిటీ సిఫార్సుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు జారీ చేసే ముందు కమిటీ నివేదికను ఇవ్వలేదన్నారు. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయడంతో పాటు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రాష్ట్రాల్లో నే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న వాకాటి కరుణ, ఆమ్రపాలి, వాణీప్రసాద్, రొనాల్డ్‌రాస్‌లు కేంద్రం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఏపీకి వెళ్లాల్సి ఉంది. ప్రస్తుతం ఏపీలో పనిచేస్తున్న సృజన తెలంగాణకు రావాల్సి ఉంది. ప్రస్తుతం తాము పనిచేస్తున్న రాష్ట్రంలోనే కొనసాగించేలా ఉత్తర్వులు జారీ చేయాలని, కేంద్రం జారీ చేసిన కేటాయింపు ఉత్తర్వులను రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. కేటాయింపుల సమయంలో కేంద్రం తమ అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు.

# రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు

## అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

:రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటుకు కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం సచివాలయంలో డీజీపీ జితేందర్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమై తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు ప్రతిపాదనల పై చర్చించారు. ఇటీవల రాష్ట్రంలో సంభవించిన వరదలు, లోతట్టు ప్రాంతాలు నీట మునిగిన ఘటనల నేపథ్యంలో అగ్నిమాపక శాఖకు చెందిన 10 బృందాలు, తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లోని 10 కంపెనీలను వినియోగించి తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సుమారు 2000 మందితో కూడిన బలమైన బలగాలను ఏర్పాటు చేసెందుకు, అవసరమైన బ్జడెట్ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు మంజూరు చేశారని సి.ఎస్. తెలిపారు. వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండేందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరముందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్నారు. వచ్చేనెల మొదటి వారం నుంచి సిబ్బందికి మొదటి బ్యాచ్ శిక్షణను ప్రారంభించాలని ఆమె తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లకు అవసరమైన వాహనాలు, రెస్క్యూ పరికరాలు, వ్యక్తిగత రక్షణ పరికరాలు, ఇతర సాధనాల సేకరణ గురించి కూడా సమావేశంలో చర్చించారు. అవసరమైన పరికరాలు, శిక్షణ అందించడం ద్వారా అగ్నిమాపక శాఖలోని 10 బృందాలను ఎస్‌డిఆర్ఎఫ్ స్టేషన్‌లుగా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు డిజ్గ ÷ర్ సర్వీసెస్ నాగి రెడ్డి తెలిపారు. అదేవిధంగా ÷ఉ÷ాఖ బెటాలియన్‌ల నుండి మొత్తం 1000 మంది సిబ్బంది (ఒక్కో సంస్థ 100 మంది సిబ్బందితో కూడినది) అగ్నిమాపక శాఖ సిబ్బందితో సమానంగా శిక్షణ పొందుతారు.

# ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లు

## దేశీయంగా డేటా భద్రంగానే ఉంటుంది

## టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీని ప్రారంభించిన మోడీ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**




నాలుగేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీ-2024 ఈవెంట్ ఈ ఏడాది దిల్లీలో అట్టహాసంగా మొదలైంది. ఈ ఈవెంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి ఎగ్జిబిషన్‌లోని స్టాళ్లను పరిశీలించారు. దేశీయ ఆవిష్కరణలు ప్రదర్శించేందుకు నిర్వహించే ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈవెంట్ 8వ ఎడిషన్‌ను కూడా ఈ కార్యక్రమంలోనే నిర్వహించారు. ఈ సందర్భంగా డేటా సెంటర్ల గురించి రిలయన్స్ జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ ప్రస్తావించారు. 'ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లను భారత్‌లో నెలకొల్పే సామర్థ్యం ఉన్నందున అవి దేశంలోనే ఉండాలని ఆకాశ్ అన్నారు. డేటా సెంటర్ పాలసీ 2020 ముసాయిదాను నవీకరించే ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో భారత్‌లోని డేటా మొత్తం ఇక్కడి డేటా సెంటర్‌లోనే ఉంటుందన్నారు. భారత్ ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆకాశ్ అంబానీ అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం.. ఇలా ప్రతి రంగంలోనూ ముందుకెళ్లేందుకు ఏఐ ఓ విప్లవాత్మక సాధనమని పేర్కొన్నారు. అందుకే ఏఐ, మెషిన్ లెర్నింగ్ డేటా సెంటర్‌లు ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్న కంపెనీలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. మొదటిసారి భారత్‌లో జరుగుతున్న డబ్ల్యూటీఎస్ఏ కార్యక్రమంలో పాల్గొనేందుకు 190 దేశాల నుంచి 3,000 మంది పారిశ్రామిక, సాంకేతికత నిపుణులు హాజరయ్యారు. 'ది ఫ్యూచర్ ఈ నౌ' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈవెంట్‌లో 120కి పైగా దేశాల నుంచి 400కు పైగా ఎగ్జిబిషన్లు, 900కు పైగా స్టార్టప్‌లు ప్రదర్శించారు.





ఈసందర్భంగా కేంద్ర మంత్రి సింధియా దేశీయ టెలికాం గురించి మాట్లాడారు. భారత్‌లో టెలికాం అనేది కేవలం వినోద మాధ్యమం కాదని బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కీలకమైన సమాచారం, గ్లోబల్ కమ్యూనిటీతో కనెక్ట్ అయ్యే సదుపాయాల కోసం వేగంగా విస్తరించిందన్నారు. 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోందన్నారు. స్పామ్ కాల్స్ పెరుగుతున్న తరుణంలో వీటి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పేర్కొన్నారు.

# దేశ భద్రతకు రాడార్ కీలకం

## రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్ ముందు

## దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకం

## రాడార్ కేంద్రానికి శంకుస్థాపనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్

## రక్షణ వ్యవస్థ పటిష్టం చేసుకోవడంలో ముందున్నాం

## సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**వికారాబాద్, అక్షిత బ్యూరో :**



పార్టీలు వేరైనా దేశాభివృద్ధిలో అందరూ కలిసి ముందుకెళ్లాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వు ఫారెస్టులో రాడార్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో రక్షణ మంత్రి ప్రసంగించారు. అబ్దుల్ కలాం జయంతి నాడు వీఎల్ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రాజెక్టుకు ఏర్పాటుకు అన్ని విధాలా అండగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు గొప్ప పేరుందని, దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారిందన్నారు. దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకమన్నారు. కమ్యూనికేషన్ విషయంలో ఈ కమాండ్ సెంటర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. కమ్యూనికేషన్ విషయంలో భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలి. సాంకేతికయుగంలో కమ్యూనికేషన్ అనేక రకాలుగా ఉపయోగ పడుతుంది. కమ్యూనికేషన్ రంగంలో పావురాలు, గుర్రాల నుంచి ఇక్కడి వరకు వచ్చాం. తపాలా వ్యవస్థను అనేక ఏళ్లుగా వినియోగించుకున్నాం. ఇప్పుడంతా ఇంటర్నెట్ యుగం.. సమాచారం క్షణాల్లో చేరుతోంది. సమాచార విప్లవం.. ఇవాళ అనేక దేశాలను దగ్గర చేస్తోంది. విద్య, వైద్య రంగాల్లో కీలకపాత్ర పోషిస్తోంది. ఇంట్లో కూర్చునే అనేక కోర్సులు నేర్చుకునే అవకాశం వచ్చింది. వీఎల్ఎఫ్‌కు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు అన్నారు. నావికారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్ఠం చేసుకోవడం అనివార్యం. ఇండోపసిఫిక్ ప్రాంతంలో పుష్కలంగా ఖనిజ సంపద ఉంది. సముద్రంపై ఆధిపత్యం సాధించిన వాళ్లే మరింత అభివృద్ధి చెందుతారు. సముద్రంపై ఆధిపత్యం ఆంగ్లేయుల విస్తరణకు ఎంతో ఉపయోగపడింది. అత్యాధునిక పరికరాల ద్వారా రక్షణరంగాన్ని బలోపేతం చేస్తాం. దేశ రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడబోము. దేశ రక్షణ, భద్రత విషయంలో ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా వెనక్కి తగ్గం. వీఎల్ఎఫ్ వల్ల స్థానికులపై ఎలాంటి చెడు ప్రభావం ఉండదు. స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కేంద్రాన్ని మూడేళ్లలో పూర్తి చేసేందుకు కేంద్రం ప్లాన్ రెడీ చేసింది. వెరీ లో ఫ్రీక్వెన్సీ నేవీ రాడర్ కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటుకు ఎప్పుడో కేంద్రం ఓకే చెప్పింది. ఇన్ని రోజులకు మంగళవారం భూమిపూజ జరిగింది. మధ్యాహ్నం 12 గంటల 55 నిముషాలకు భూమిపూజ జరిగింది. దేశంలోనే అతిపెద్ద రెండో వీఎల్ఎఫ్ నేవీ రాడార్ సెంటర్‌గా దీన్ని 2027 నాటికి పూర్తి చేయాలని కేంద్రం సంకల్పించింది. దీని నిర్మాణానికి 2,900 ఎకరాల అటవీ భూమిని ఈస్టర్న్ నావెల్ కమాండ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ భూమి అప్పగింతతో ఇక్కడ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు మార్గం సులభమైంది. ఈ రాడార్‌లో సదుపాయాలు కల్పించేందుకు ఈ అటవీ ప్రాంతం చుట్టూ దాదాపు 24 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మిస్తారు. ఇప్పుడు శంకుస్థాపన చేసిన ప్రాంతంలో రాడార్ స్టేషన్‌తోపాటు 2500 మంది నివాసం ఉండేలా టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. అందులో స్కూల్స్, హాస్పిటల్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ఇక్కడ దాదాపు 500 మందికిపైగా నేవీ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పని చేస్తారు. రాడార్ కేంద్రానికి శంకుస్థాపన చేసిన తర్వాత వికారాబాద్ పూదూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశ రక్షణలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక అడుగు ముందుకు వేయబోతోందన్నారు. దేశ రక్షణకు సంబంధించి కీలకమైన డిఫెన్స్, ఎన్.ఎఫ్.సీ లాంటి కేంద్రాలకు హైదరాబాద్ గుర్తింపు పొందింది. కొందరు వీఎల్ఎఫ్‌ను వివాదం చేస్తున్నారు. వీఎల్ఎఫ్‌తో ప్రజలకు అన్యాయం జరుగుతుందని అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులోనూ 1990లో ఇలాంటిదే ప్రారంభించారు. అక్కడి ప్రజలకు ఎలాంటి నష్టం జరగలేదు. దేశంలో రెండో వీఎల్ఎఫ్ మన ప్రాంతంలో రావడం గర్వకారణమని అన్నారు. ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను తెలంగాణ సమాజం గుర్తించాలి. వివాదాలకు తెరలేపుతున్నవారు దేశ రక్షణ గురించి ఆలోచన చేయాలి. దేశం ఉంటేనే మనం ఉంటాం.. మనం ఉంటేనే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. దేశ రక్షణ కోసం ఏర్పాటు చేసే ప్రాజెక్టులను కూడా రాజకీయాల మోసం వివాదం చేసేవారికి కనువిప్పు కలగాలి. 2017లోనే భూ బదలాయింపు, నిధుల కేటాయింపు లాంటి పూర్తి నిర్ణయాలన్నీ గత ప్రభుత్వ హయాంలోనే జరిగాయని తెలియజేశారు. 'ప్రాజెక్టును ప్రారంభించాలని రాజ్ నాథ్ సింగ్ అడగ్గానే మేం కొనసాగించాం. దేశ రక్షణ విషయంలో రాజీ పడొద్దనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించా.. పర్యావరణ ప్రేమికులకు నేను ఒకటే చెబుతున్నా... దేశం, దేశ ప్రజలు సురక్షితంగా ఉంటేనే పర్యావరణ రక్షణ గురించి ఆలోచించగలం... దేశ భద్రతకు సంబంధించిన ప్రాజెక్ట్ ను వివాదాస్పదం చేయడం సమంజసం కాదు.. ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీలు, రాజకీయాలు... దేశ రక్షణ విషయంలో కలిసికట్టుగా ముందుకెళ్లాలి. వీఎల్ఎఫ్ ను ముందుకు తీసుకెళ్లేందుకు మా ప్రభుత్వం పూర్తి మద్దతుగా ఉంటుందని తెలిపారు. రాడార్ ఏర్పాటు ప్రాంతంలో గుడికి వచ్చేందుకు ప్రజలకు అనుమతి ఇవ్వాలని రాజ్‌నాథ్‌కు విజ్ఞప్తి చేశారు. ' ఇక్కడ ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చేవారిని అనుమతించాలని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. ఆలయానికి ఇబ్బందులు కలిగించొద్దని కోరుతున్నా.. ప్రజల సెంటిమెంట్, విశ్వాసాన్ని గౌరవించి ఆలయానికి వెళ్లేందుకు దారి ఇవ్వాలని కోరుతున్నా.. ఈ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే విద్యా సంస్థల్లో ఈ ప్రాంత ప్రజలకు 1/3వ వంతు సీట్లు కేటాయించాలని రేవంత్ రెడ్డి రాజ్‌నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. దేశ భద్రత విషయంలో హైదరాబాద్ వ్యూహాత్మక ప్రాంతమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మన పార్టీలు వేరు కావొచ్చు.. సిద్ధాంతాలు వేరు కావొచ్చు. దేశ భద్రత, రక్షణ విషయంలో మేం ఎప్పుడూ మీతో కలిసి వస్తాం. దేశ రక్షణ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరుంది. వీఎల్ఎఫ్ ఏర్పాటుకు అత్యంత వ్యూహాత్మక ప్రాంతం వికారాబాద్ జిల్లా. కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతున్నారు. దేశ భద్రత ప్రాజెక్టులను రాజకీయాలు చేయడం సరికాదు. ఈ ప్రాజెక్టుకు భారాస ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చింది. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయవద్దని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తదితరులు కూడా పాల్గొన్నారు.



# సెల్ ఫోన్‌కు బానిస అవుతున్న యువత?

**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

నేటి సాంకేతిక యుగంలో చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకూ సెల్ ఫోన్ వల యంలో చిక్కుకుపోయారు. డబ్బు లావాదేవీలతో సహా వినోదానికి,కాలక్షేపానికి ఇలా అన్ని అంశాలతో సెల్ ఫోన్ ముడి పడిపోయింది.. ఫోన్ అందరినీ కట్టుబాని సలుగా మార్చుకుంది. ఉదయం నుంచి రాత్రి నిద్రపోయే వరకూ తనపై ఆధారపడేలా మలుచు కుంది. యువతీయు వకులు, విద్యార్థులైతే అరచేతిలో స్మార్ట్‌ఫోన్లను పెట్టుకొని పొద్దస్తమానం వాటితోనే కాలక్షేపం చేస్తున్నారు.గంటల కొద్దీ చాటింగ్ చేస్తూ సమయాన్ని వృథా చేస్తు న్నారు. సోషల్ మీడియాకు బానిసలైపోతున్నారు.ప్రత్యక్ష ఫ్రెండ్స్ కంటే ఆన్ లైన్ మిత్రులే ఎక్కువగా ఉంటున్నారు. మానవ సంబంధాలు తక్కువై కేవలం హాయి.. బాయ్ పలకరింపులతోనే సరిపెడుతున్నారు. అతిగా ఫోన్ వాడడం, మాట్లాడడం వల్ల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. కంటి చూపు మందగించ డమే కాకుండా జ్ఞాపక శక్తి మందగిస్తున్నది. ఇక చిన్న పిల్లల్లో సృజనా త్మకత తగ్గిపోతున్నది. రోజులో ఫోన్ ఎంత తక్కువ వాడితే అంత మంచిదని, 8 ఏళ్ల లోపు పిల్లలకు ఫోన్లు ఇవ్వకపోవడం బెటర్



అని వైద్య నిపుణులు సూచిస్తున్నారు..

# అక్టోబర్ 17న కలెక్టర్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు...!

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...!!**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



అక్టోబర్ 17వ తేదీన మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జయంతి వేడుకలను కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఒక ప్రకటన లో తెలిపారు.ఈ నెల 17వ తేదీ ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయం(ఐ.డి.ఓ.సి.)లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జయంతి కార్యక్రమంలో అధికారులు అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు.

# జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శిగా: వలబోజు శ్రీనివాస్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం రోజున జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు... మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప రెడ్డి ఆదేశాల మేరకు, జనగామ జిల్లా సహాయ కార్యదర్శిగా వలబోజు శ్రీనివాస్ ని నియమించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి, నర్మెట్ట మండల పార్టీ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, మండల పార్టీ నాయకులు గొల్లపల్లి బాలచందర్ గౌడ్, తీగుల్ల భూపతిరెడ పాల్గొన్నారు.

# వల్లాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా కృష్ణమోహన్



**శాలిగౌరారం, అక్షిత న్యూస్ :**

శాలిగౌరారం మండలం వల్లాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గా కాటేపల్లి కృష్ణ మోహన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా ఉన్న సంధ్యారాణి ఇదే పాఠశాలలో ఎన్ సిసి కేర్ టేకర్ గా నియమితు లయ్యారు. ఇదే పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయుడి గా పనిచేస్తున్న కాటేపల్లి కృష్ణ మోహన్ ను ప్రిన్సిపాల్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం తో సంధ్యారాణి నుంచి బాధ్యలు తీసుకున్నారు..ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కొరకు విద్యార్థుల తల్లి దండ్రులు, ప్రజాప్రతినిధులు అధికారులు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్ ను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా శాలువాతో సన్మానించారు.

# పాఠశాలలకు రానీ పనిమం (పం) తుల్లు

**- దసరాసెలవులుముగిసిన దర్జాగా..రాలె**

**- పాఠశాలలకు రలే పాఠం చెప్పలే....**

**- ప్రభుత్వ ఆదేశాలు పక్కన పెట్టిన మాస్టర్లు..**

**- పాఠశాలలు పున ప్రారంభం రోజు గైర్హాజర్..**

**- బడులకు రానీ ఉపాధ్యాయులపై చర్యలు ఉంటాయా?**

**- జిల్లా విద్యాశాఖ అధికారి,చర్యలు తీసుకుంటారా ?**




**అక్షిత ప్రతినిధి :ఆర్మూర్**

ఆర్మూర్ డివిజన్ ప్రాంతంలో జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రతి గ్రామంలో మేజర్ గ్రామపంచాయతీలో రెండు మూడు ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి వీటితోపాటు మోడల్ పాఠశాలలో కస్తూరిబా గాంధీ పాఠశాలలు ఆర్మూర్ డివిజన్లో కొనసాగుతున్నాయి, విద్యార్థులను తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కిలకం ప్రభుత్వ ఉపాధ్యాయుడు అంటే ఎంతో గౌరవం విద్యార్థుల పట్ల ఎంతో శ్రద్ధ చూపే ఉపాధ్యాయులుఈ మధ్య వచ్చిన దసరా పండగను పురస్కరించుకొని ప్రభుత్వం బడులకు13 రోజులు సెలవులు ప్రకటించింది సెలవులు వినియోగి ంచుకొని తిరిగి అక్టోబర్ 15 న పాఠశాలలు తిరిగి ప్రారంభం కావడం జరిగింది అయితే 13 రోజుల సెలవులు సరిపోలేదన్నట్లుగా కొందరు పంతుల్లు పనిమం తులుపాఠశాలాలవైపు చూడలే పాఠాలు బోధించలే అలాంటి ఉపాధ్యాయులపై జిల్లా విద్యాశాఖ అధికారి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మరి.

**నువ్వు మూడు నేను మూడు 6 ఏడు బంద్**

బ్యాక్ వార్డ్ గ్రామాలలో ఎంపీఎస్ జడ్పీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల కమిట్మెంట్ (నిభద్దత) చేసుకోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది దూర ప్రాంతాలలో ఉన్న చిన్న స్కూళ్లకు ఇద్దరు లేదా ముగ్గురు ఉపాధ్యాయులు పెద్ద స్కూళ్లకు 10 వరకుటీచర్లువిధులు నిర్వహిస్తారు.విద్యార్థులు లేకున్నా రాకున్నా ఉపాధ్యాయులు మాత్రం కచ్చితంగా హాజరు కావాల్సిందే.కానీ కొన్నిదూర ప్రాంతాలలో తండాలలో ఉన్నటువంటి బడులకు చిన్న స్కూల్ పెద్ద స్కూల్ టీచర్లు ఒక నిబద్ధత చేసుకొని నువ్వు మూడు



రోజులు నేను మూడు రోజులు స్కూలుకు వెళ్లాలి నేను రాని రోజు హాజరు మీరు వేయాలి మీరు రాని రోజు హాజరు నేను వేస్తా ఏడవ రోజు బంద్ అలా ఉపాధ్యాయుల మధ్య నిబద్ధత చేసుకుని బడులకు వెళ్తున్నారని సమాచారమైతే ఉంది అకస్మాత్తుగా మండల విద్యాధికారి గానీ జిల్లా అధికారి గాని పాఠశాలను సందర్శిస్తే హాజరుకాని ఉపాధ్యాయుని గురించి అధికారి అడగగానే ఇప్పుడే వెళ్ళాడు ఒంట్లో బాలేదట అని హాజరైన ఉపాధ్యాయుడు అధికారికి చెప్పడంఅలానిబద్ధత చేసుకొని బడులను నడిపిస్తున్న పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టి పెట్టవలసిన అవసరంఎంతైనా ఉంది ఇవి చాలా నట్లు దసరా సెలవులుముగిసిన బడులకురాని పంతుల్లు పనిమంతులపైఅలాగే నిబద్ధత పెట్టుకున్న ఉపాధ్యాయులపై డి ఈ ఓ చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**ఐకోసమేరుపు**

కొందరు మహానుభావులు పాఠాలు బోధించకుండా తరగతి గదిలోనే సెల్ ఫోన్లు చూస్తూకాలయాపన చేస్తున్నట్లుతెలిసింది.

# సీఎం కప్ -2024 ర్యాలీని విజయవంతం చేయాలి...!

**జిల్లా క్రీడల యువజన, అధికారి బి.వెంకట్ రెడ్డి...!!**

**జనగామ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న... సీఎం కప్ – 2024 లో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు... క్రీడా కారులు పాల్గొనుట కోసం రాష్ట్ర ప్రభుత్వం క్రీడాజ్యోతి ర్యాలీని... నిర్వహిస్తున్నందున అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా యువజన, క్రీడల అధికారి బి.వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల16 వ తేదీన హన్మకొండ జిల్లా నుండి జనగామ జిల్లాలోకి క్రీడాజ్యోతి ర్యాలీ ప్రవేశిస్తుందని, అదే రోజు సాయంత్రం 4.00 గం.లకు యశ్వంతాపూర్ బ్రిడ్జి వద్ద ఉన్న రేణుక ఎల్లమ్మగుడి నుండి...!జనగామ చౌరస్తా వరకు...!! ఈ క్రీడాజ్యోతి ర్యాలీ నిర్వహించ బడుతున్నందున జిల్లాలోని క్రీడాకారులు, యువత, క్రీడా సంఘాల సభ్యులు, వ్యాయామ ఉపాద్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాలని జిల్లా యువజన, క్రీడల అధికారి కోరారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన కొమ్మూరి... జనగామ మార్కెట్ చైర్మన్: బనుక శివరాజు యాదవ్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం రోజున జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను రిజ్వాన్ భాషా షేక్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన... జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు %ఒ% జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, టీపీసీసీ మెంబర్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ లు ఉన్నారు.



# పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారంకై ప్రత్యేక విభాగం

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తునట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇటీవల కాలంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది పలు వ్యక్తిగత సమస్యలతో పాటు, శాఖపరమైన సమస్యలతో బాధపడుతున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ దృష్టి రావడంతో సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకోని వారి సమస్యలను పరిష్కరించేందుకుగాను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని పోలీస్ కంట్రోల్ రూంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఇందుకోసం కంట్రోల్ రూంకు చెందిన మహిళా ఏఎస్ఐ జ్యోతి ప్రియాంకను నోడల్ అధికారిగా నియమించడం జరిగింది. ఇకపై పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగతం కాని శాఖపరమైన సమస్యలు వుంటే నోడల్ అధికారి ఫోన్ నంబర్ 9948685494 ఫోన్ ద్వారా తమ ఫిర్యాదులు, సమస్యలను తెలియజేయాల్సి వుంటుంది. ఈ విధంగా వచ్చిన ఫిర్యాదులను సదరు నోడల్ అధికారి పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకవెళ్ళి సమస్య పరిష్కారం కొరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా సిబ్బంది తమ వ్యక్తిగత సమస్యలు, శాఖపరమైన సమస్యలు పోలీస్ కమిషనర్ ప్రత్యక్షంగా కలుసుకోని తెలియజేసేందుగాను ఇకపై పోలీస్ సిబ్బంది కేవలం ప్రతి శనివారం రోజున మాత్రమే పోలీస్ కమిషనరేట్ సిబ్బంది రావల్సి వుంటుందని. అలాగే పోలీస్ కమిషనర్ కలిసేందుకు వచ్చే సిబ్బందికి స్టేషన్ అధికారులు తప్పని సరిగా అనుమతి మంజూరు చేయాల్సింది వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు ఉత్తర్వులు జారీచేసారు.



# జాతీయస్థాయికి ఎంపికైన ఆకునూరు విద్యార్థులు




**చేర్యాల అక్టోబర్ 15 అక్షిత ప్రతినిధి:**

మండలంలోని ఆకునూరు గ్రామా హై స్కూల్ పాఠశాలకు చెందిన ఎం స్వాతిక, పి అవంతిక అనే విద్యార్థులు, గత నెలలో సంగారెడ్డిలో జరిగిన ఆర్టీ స్టిక్ యోగ ఫేర్ సబ్ జూనియర్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావడం జరిగింది. ఈ విద్యార్థులకు గ్రామ యువ నాయకుడు సందబోయిన వెంకటేష్ యోగా దుస్తులను అందించడం జరిగింది. అనంతరం అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సైదా , హెచ్‌ఎం ఏం ఐలయ్య , మరియు ఉపాధ్యాయులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ఏం. కవిత విద్యార్థులను శాలువాతో సత్కరించి నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నవంబర్ 8 నుండి 12 వరకు అస్సాం.. గోహతి లోజరిగే పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచి రావాలని విద్యార్థులను కోరారు.

# కలాంకు నివాళులు .. చైర్మన్ భార్గవ్, కౌన్సిలర్లు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



తుది శ్వాస వరకు భారతమాత సేవలో తరించి యువత భవిత కోసం తపించిన మహా తపస్వి మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం అని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. మంగళవారం అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఛాంబర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు తిరునగరు నాగలక్ష్మి భార్గవ్, అమృతం దుర్గాసత్యం, పత్తిపాటి సంజాత నవాబ్, చీదేళ్ళ సత్యవేణి శ్రీనివాస్, తిరుమలగిరి స్వర్ణలత వజ్రం, సాధినేని స్రవంతి శ్రీనివాస్,ఎండీ.సాదేఖా ఖాదర్, మలగం రమేశ్, బంటు రమేశ్, ఎం.ఎ.సలీమ్, బీజేపీ ఫ్లోర్ లీడర్ చిలుకూరి రమాదేవి శ్యామ్, తలకోల సుజాత, ఉబ్బపల్లి మధు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# విస్తరణ కోసం సామ్రాజ్యవాదం పాట్లు - ప్రమాదాలు




"తన ప్రభావాన్ని, తన పెత్తనం కింద ఉండే భూభాగాన్ని సైతం విస్తరించుకోడానికి ద్రవ్య పెట్టుబడి అనివార్యంగా తీవ్రంగా పాటు పడుతుంది" అని లెనిన్ తన ప్రసిద్ధ గ్రంథం "సామ్రాజ్యవాదం- పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ"లో పేర్కొన్నారు. సామ్రాజ్యవాద దేశాలు వాటిలో అవి తీవ్ర శత్రుత్వంతో తలపడుతున్న కాలంలో లెనిన్ ఈ గ్రంథాన్ని రాశారు. ఆ కాలంలో ప్రత్యర్థులుగా ఉన్న ఆ యా దేశాల ద్రవ్య పెట్టుబడులు అప్పటికే ప్రపంచాన్ని తమ నడుమ పంచుకుని వున్నందున ఇక విస్తరించడానికి అదనంగా మిగిలిన జాగా అంటూ ఏదీ లేకపోయింది. అందుచేత తమ తమ పెత్తనాల కింద ఉన్న ప్రాంతాలను మళ్ళీ మరోసారి పునర్విభజన చేసుకోవడం మినహా వారికి వేరే దారి లేకపోయింది. అందుకు పరస్పరం యుద్ధాలలో తలపడడం తప్ప వేరే పద్ధతి లేకుండా పోయింది. ఐతే ఆ యుద్ధాలు సామ్రాజ్యవాదం మొత్తంగా బలహీన పడడానికే దారి తీశాయి. అంతేకాక, సామ్రాజ్యవాద పెత్తనం నుండి విడిపోయి విప్లవాల ద్వారా సోషలిస్టు దేశాలు ఏర్పడడానికి, ఆ సోషలిస్టు దేశాల మద్దతుతో అనేక వలస దేశాలు సామ్రాజ్యవాదుల ఆధిపత్యం నుంచి బైట పడడానికి కూడా ఆ పరిస్థితులు దారి తీశాయి.అనంతర కాలంలో పెట్టుబడి కేంద్రీకరణ కొనసాగింది. అంతేగాక అది బలపడింది. ఆ శక్తితోనే ద్రవ్య పెట్టుబడి ఇప్పుడు సామ్రాజ్యవాదుల నడుమ ఉండే వైరుధ్యాన్ని అదుపు చేయగలుగుతోంది. అక్కడితో ఆగకుండా ఇప్పుడు యావత్తు ప్రపంచమూ తన స్వైర విహారానికి దాసోహం అనాలనే వైఖరి తీసుకుంది. ఈ నేపథ్యంలో ఐక్యంగా వ్యవహరిస్తున్న సామ్రాజ్యవాద శిబిరం ఒకప్పుడు తన పెత్తనం కింద ఉన్న భూభాగాల్లో మళ్ళీ పెత్తనం చెలాయించడానికి తయారౌతోంది. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి, సామ్రాజ్యవాదం తమ లక్ష్యాలను నెరవేర్చుకోడానికి రెండు మార్గాలను అనుసరిస్తున్నాయి. మొదటిది: ప్రపంచం మొత్తం మీద నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థను బలవంతంగా రుద్దడం. ఈ విధానాలు వలస విముక్తి అనంతరం ఆ యా దేశాలు సాధించిన పురోగతిని దెబ్బ తీస్తాయి. రెండవది: ఈ మొదటి ప్రయత్నం పని చేయని చోట్ల యుద్ధాలను పురికొల్పడం.నయా ఉదారవాద వ్యవస్థ ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గాన్ని బలహీన పరచింది. తన ఉత్పత్తి కార్యకలాపాలనన్నింటినీ తక్కువ వేతనాలకే పని చేసే కార్మికులుండే మూడవ ప్రపంచ దేశాలకు తరలించుకు పోతానని బెదిరిస్తూ అది అభివృద్ధి చెందిన దేశాల కార్మిక వర్గాన్ని బెదిరిస్తోంది. ఆ విధంగా అక్కడ వేతనాలను పెరగనివ్వకుండా స్తంభింపజేసింది. ఉత్పత్తి కార్యకలాపాలు తరలివచ్చిన మూడవ ప్రపంచ దేశాలలో సైతం కార్మికుల నిజ వేతనాలలో పెరుగుదల ఏమీ లేదు. అక్కడ నిరుద్యోగం ఏ మాత్రమూ తగ్గకపోవడమే దీనికి కారణం. వేతనాలలో ప్రపంచం మొత్తం మీద ఎక్కడా పెరుగుదల లేకపోవడంతో బాటు శ్రామిక ఉత్పాదకత బాగా పెరిగింది. దాని ఫలితంగా ఆర్థిక సంపదలో పెట్టుబడిదారుల వాటా బాగా పెరిగింది. ముఖ్యంగా సంపన్న దేశాల వాటా బాగా పెరిగింది. ఆర్థిక అసమానతలు వేగంగా పెరిగిపోయాయి. దానితోబాటు శ్రామికుల వేతనాలలో పెరుగుదల లేని కారణంగా వారిలో అత్యధికులు, ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాల శ్రామికులు పోషకాహార లేమితో బాధ పడుతున్నారు. మరోపక్క సంపన్నుల వద్ద పోగుబడే సంపద ఎంత పెరిగినా, వారి వినిమయం ఆ మేరకు పెరగదు. కనుక సమాజంలో అధికోత్పత్తి సమస్య ముందుకొచ్చింది (అధికోత్పత్తి అంటే ఉత్పత్తి అయ్యే సరుకుల పరిమాణం పెరగడం అని మాత్రమే అనుకోరాదు. ప్రజల కొనుగోలు శక్తికి మించి ఉత్పత్తి ఉంటే అది అధికోత్పత్తి అవుతుంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి, ఉత్పత్తి అయ్యే సంపద ఇదివరకటి స్థాయిలోనే ఉన్నా అది అధికోత్పత్తి అవుతుంది.).ఈ అధికోత్పత్తి సమస్యను పరిష్కరించడానికి కీన్స్ సూచించిన మార్గం ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం. ఆ మార్గం ప్రస్తుత నయా ఉదారవాద వ్యవస్థలో అమలు చేయడం ప్రభుత్వాలకి సాధ్యం కాదు. ప్రభుత్వ వ్యయాన్ని పెంచి దేశంలో డిమాండ్‌ను బలపరచడానికి రెండు మార్గాలు ఉన్నాయి. మొదటిది ద్రవ్య లోటును బాగా పెంచి రుణాలు తెచ్చి దానిని ఖర్చు చేయడం. రెండవది సంపన్నుల మీద అధికంగా పన్నులు వేసి ఆ ధనం ఖర్చు చేయడం. ఈ రెండు మార్గాలూ నయా ఉదారవాదానికి అంగీకారం కాదు. దానిని కాదని ఏ దేశమైనా ముందుడుగు వేస్తే వెంటనే ఆ దేశం నుండి అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఒక్కపాటున తరలిపోతుంది. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో పడుతుంది. అందుచేత ప్రతీ దేశమూ దాని నిబంధనలకు తలొగ్గి వ్యవహరిస్తున్నది.నయా ఉదారవాద పెట్టుబడిదారీ వ్యవస్థలో అనివార్యంగా తలెత్తిన ఈ అధికోత్పత్తి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఆర్థిక మాంద్యంలోకి నెడుతోంది. ఇదే సమయంలో నయా ఫాసిజం ఉవ్వెత్తున ముందుకొస్తోంది. ఈ నయా ఫాసిస్టు శక్తులతో కార్పొరేట్లు జత కట్టడానికి అనుకూలంగా ఉంటాయి. ఎందుకంటే నయా ఫాసిజం ప్రజానీకపు దృష్టిని ప్రస్తుత ఆర్థిక దోపిడీ నుంచి పక్కకు మళ్ళించగలిగే శక్తి కలిగివుంది. నయా ఫాసిస్టులు ప్రజల ముందు వారి నిత్య జీవితపు భౌతిక పరిస్థితుల గురించి కాక, ఆ ప్రజల్లోని ఏవో కొన్ని మైనారిటీ సమూహాలపై (అవి మత పరంగా కాని, జాతి పరంగా గాని మైనారిటీలు కావచ్చు) విద్వేషాన్ని రెచ్చగొట్టి వారిని పరాయివారిగా చిత్రిస్తుంది. కొన్ని దేశాలలో నయా ఫాసిస్టు శక్తులు అధికారాన్ని చేజిక్కించుకున్నాయి. మరికొన్ని దేశాలలో అధికారం కోసం అర్రులు చాస్తున్నాయి. ఉదారవాద ప్రజాస్వామ్య వ్యవస్థల్లో నయా ఫాసిస్టు శక్తులు అధికారాన్ని పూర్తిగా చేజిక్కించుకోడానికి సాపేక్షంగా కొంత సమయం పట్టవచ్చు.

# విధి నిర్వహణలో డాక్టర్లు నిద్రపోతున్నారా....

## రోగుల ఇబ్బందులు పట్టించుకునే వారెవరూ


**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

డ్యూటీ చేయాల్సిన డాక్టర్లు నిద్రపోతున్నారా? నిద్రపోవడానికే డ్యూటీకి వస్తున్నారా? డాక్టర్ ఛాంబర్లో ప్రధాన వైద్యాధికారి తీరుతో రోగులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పలు రకాల అనారోగ్య సమస్యలతో మేము దావకానకు వస్తే పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడని రోగులు ఆవేదన వ్యక్తం చేసారు. డాక్టర్లను ప్రశ్నించే ధైర్యం లేక నర్సులు ఇచ్చిన రంగు రంగుల గోలీలను తీసుకొని ఇంటి బాటపడుతున్నామని రోగులు వాపోయారు. వివరాల్లోకెళితే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స కోసం వచ్చిన రోగులకు ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయి పేదల రోగాన్ని నయం చేసే డాక్టర్లు బాధ్యతారాహిత్యంగా ఉండడాన్ని పలువురు బాహటంగానే విమర్శిస్తున్నారు. రాయపర్తి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వైద్యం కోసం హాస్పిటల్ కి వెళ్లగా నిద్రిస్తున్న డాక్టర్లను



చూసి డాక్టర్ల ఆసుపత్రికి వచ్చేది ఇందుకేనా అని, పేదల వైద్యం కోసం సర్కారు ఎన్ని సౌకర్యాలు కల్పించిన ఇలాంటి డాక్టర్ల వల్ల సర్కారు వైద్యం పేదలకు సరిగా అందడం లేదు సీజనల్ వ్యాధుల వల్ల గ్రామీణ ప్రజలకు ఎన్నో ఇబ్బందులు పడుతున్న ఈ తరుణంలో ఇలాంటి డాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు అంటున్నారు.

# 18న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో బాబు సమావేశం



## మద్యం, ఇసుక వ్యవహారాల్లో తలదూర్చకుండా కట్టడి

## ప్రభుత్వ కార్యక్రమాలపై దిశా నిర్దేశం

**అమరావతి, అక్షిత ప్రతినిధి**

తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ కానున్నారు. ఈనెల 18న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్న సీఎం.. పార్టీ బలోపేతం, సభ్యత్వం, ప్రభుత్వ విధానాలపై చర్చించనున్నారు. మద్యం, ఇసుక వ్యవహారాలలో ఎమ్మెల్యేల జోక్యం చేసుకోవడంపై కూడా ముఖ్యమంత్రి సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం.అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీపరంగా ఎమ్మెల్యేలతో తొలిసారిగా చంద్రబాబు భేటీ అవుతున్నారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికలపై కూడా ఎమ్మెల్యేలకు దిశానిర్దేశర చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ క్రమంలో సమావేశానికి సంబంధించి ఎజెండాను పార్టీ కేంద్ర కార్యాలయం తయారు చేస్తోంది. కొంతమంది ఎమ్మెల్యేలు నియోజకవర్గాలలో చేస్తున్న దందాలపై కూడా సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇవ్వనున్న ట్లు తెలుస్తోంది. మద్యం దుకాణాలను దక్కించుకునేందుకు... దరఖాస్తుల దాఖలు దశలోనే పలువురు ఎమ్మెల్యేలు జోక్యం చేసుకున్న సంగతి తెలిసిందే. మద్యం దుకాణాల కోసం లక్ష దరఖాస్తులు వస్తాయని, తద్వారా రూ.2 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని మొదట అంచనా వేశారు. కానీ మితిమీరిన రాజకీయ జోక్యంతో మొదట్లో చాలా స్వల్ప సంఖ్యలో దరఖాస్తులు అందాయి. దీనిపై ఎక్సైజ్ శాఖలోనూ ఆందోళన వ్యక్తమైంది. జిల్లాల వారీగా జరుగుతున్న దందాలు, నాయకులు ఎలా జోక్యం చేసుకుంటున్న తీరును సూటిగానే వివరించింది. దీనిపై సీఎం కార్యాలయం తీవ్రంగా స్పందించింది. క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెప్పించుకుని, దరఖాస్తులను అడ్డుకుంటున్న వారికి వ్యక్తిగతంగా ఫోన్లు చేసి గట్టిగా హెచ్చరించింది. నేరుగా సీఎం కార్యాలయం నుంచి హెచ్చరికలు రావడంతో ఎమ్మెల్యేలు వెనక్కి తగ్గారు. మరోవైపు ఎక్సైజ్ శాఖ కూడా దరఖాస్తుదారులకు ఆన్‌లైన్‌లో ఎక్కువ వెసులుబాటు కల్పించింది. సమాచారం కోసం ఎక్సైజ్ ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేకుండా మొత్తం వివరాలను ఆన్‌లైన్‌లో పెట్టింది. దీంతో దరఖాస్తుల సంఖ్య క్రమక్రమం పెరిగింది. మరోవైపు కొత్త మద్యం షాపుల వ్యవహారంలో తలదూర్చవద్దని కూటమి ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు ఇదివరకే హెచ్చరించారు. ప్రభుత్వం పారదర్శకంగా కొత్త షాపులను ఏర్పాటు చేస్తోంది. వాటికి ఎవరైనా దరఖాస్తు చేయవచ్చు. వారిని నియంత్రించడానికి, ఒత్తిడి తేవడానికి ఏ ఎమ్మెల్యే ప్రయత్నించినా ఊరుకొనేది లేదు. వ్యాపారాలు చేసుకొనే హక్కు అందరికీ ఉంది. ఎవరూ అడ్డుకోవద్దు. రాజకీయ పరిపాలన అంటే ప్రతిదానిలో తలదూర్చడం కాదు. ప్రజలకు మంచిచేసే పాలన. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ప్రయత్నం చేయవద్దని ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# నేడు బిఆర్ఎస్ పార్టీ కీలక భేటీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

ఈ నెల 16న తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కీలక సమావేశం జరగనుంది. జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం కానున్నారు. హైడ్రా, మూసీ సుందరీకరణపై చర్చించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా హైడ్రా, మూసీ సుందరీకరణ విషయంలో బీఆర్ఎస్ పార్టీ తమ కార్యాచరణను ప్రకటించే అవకాశం ఉంది.ఇక మూసీ సుందరీకరణ పేరిట వేల కోట్లు దొబ్బేందుకు యత్నిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ నిప్పులు చెరుగుతున్న విషయం తెలిసిందే. ఢిల్లీకి మూటలు పంపేందుకు మూసీ నది పరివాహక ప్రాంత ప్రజలను బలి చేస్తారా..? అంటూ రేవంత్ సర్కార్‌ను బీఆర్ఎస్ పార్టీ నిలదీస్తూనే ఉంది. అంబర్‌పేట, హైదర్గూకోట్, కొత్తపేట వంటి ప్రాంతాల్లో బీఆర్ఎస్ నేతలు పర్యటించి, మూసీ బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. హైడ్రా, మూసీ బాధితులు వందల సంఖ్యలో తెలంగాణ భవన్‌కు చేరుకుని తమ గోడును వెల్లబోసుకున్నారు.

# కాంట్రాక్ట్ బేసిక్ వైద్యులకు ఆహ్వానం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లాలోని డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ లో కాంట్రాక్ట్ బేసిక్ పై వైద్య సేవలు అందించడానికి అర్హులైన వైద్యులు ఈ నెల 19 నాడు కొండాపూర్ లోని జిల్లా హాస్పిటల్ లో జరిగే ఇంటర్వ్యూ కు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ల తో స్వయంగా హాజరు కావాలని డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ హాస్పిటల్ సర్వీసెస్ సూపరిండెంట్ పి. చంద్రశేఖర్, కొండాపూర్ హాస్పిటల్ సూపరిండెంట్ అనురాగిణి రెడ్డి లు ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ లలో 20 పోస్టులు ఖాలిగా ఉన్నాయని, అన్ని రకాల స్పెషలిస్ట్ డాక్టర్లు తెలంగాణ వైద్య విధాన పరిషత్ కింద పని చేయాల్సి ఉంటుందని నెలకు లక్ష రూపాయల వేతనం చెలించనున్నట్లు, ఆసక్తి గల వైద్యులు నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కావాలని వారు కోరారు

# వర్షాలపై అధికారులతో డోలా సమీక్ష

**ఒంగోలు, అక్షిత ప్రతినిధి:**

ప్రకాశం జిల్లాలో కురుస్తున్న వర్షాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈరోజు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి జిల్లా కలెక్టర్ అన్సా రియాతో, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యపాన నిషేధంపై మాట తప్పి నాసిరకం మద్యంతో గత ముఖ్యమంత్రి జగన్ ప్రజల ప్రాణాలు తీశారు. జె బ్రాండ్ మద్యం తాగి గత 5 ఏళ్ళలో 20 ? 40 ఏళ్ల వయసున్న వేలాది మంది చనిపోయారు, ఈ పాపం జగన్ దే. నాసిరకం మద్యం తాగి పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో వారం రోజుల వ్యవధిలో 20 మందికి పైగా చనిపోయారు. మద్యం మాఫియాతో పేదల ఒళ్లు, ఇల్లు గుల్ల చేసి జగన్ రెడ్డి, వైసీపీ నేతలు కోట్లు కొల్లగొట్టారు. మా ప్రభుత్వానికి ఆదాయం కంటే ప్రజల ఆరోగ్యమే ముఖ్యం, తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందిస్తాం అని మంత్రి అన్నారు.

# తిరుపతి జిల్లాలో నేడు విద్యాసంస్థలకు సెలవు

**తిరుపతి, అక్షిత ప్రతినిధి:**

తుఫాను కారణంగా తిరుపతి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలలకు బుధవారం సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వాతావరణ, విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తిరుపతి జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు ఎయిడెడ్ యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న అన్ని పాఠశాలలకు జూనియర్ కళాశాలలకు బుధవారం సెలవు దినముగా ప్రకటిస్తూ, ఈ ఉత్తర్వులను సంబంధిత యాజమాన్యాలన్నీ విధిగా పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో ఆదేశించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## ఆట



# జట్టుకు ఎంపిక కావడం ఎంత కష్టమే..!

**అక్షిత ప్రతినిధి :**

టీమ్ ఇండియాలో నలుగురు బలమైన ఆటగాళ్లు ఉన్నారు. అయితే, ఈ ఆటగాళ్లంతా అంతర్జాతీయ క్రికెట్ నుంచి త్వరలో రిటైర్ కావచ్చు అని తెలుస్తోంది. ఇప్పటికే ఈ నలుగురు ఆటగాళ్లను టీమ్ ఇండియా నుంచి బీసీసీఐ తొలగించింది. ఈ నలుగురు భారతీయ ఆటగాళ్ల అంతర్జాతీయ కెరీర్ దాదాపు ముగిసింది. భారత జట్టు తలుపులు కూడా వీరికి క్లోజ్ చేసినట్లు తెలుస్తోంది. కానీ, వీరు ఇంకా రిటైర్మెంట్ ప్రకటించలేదు. భారత క్రికెట్ జట్టులో ఎంపిక కావడం ఎంత కష్టమో, టీమ్ ఇండియాలో నిలదొక్కుకోవడం అంతకన్నా చాలా రెట్లు కష్టం. 2012లో భువనేశ్వర్ కుమార్ కెరీర్ ప్రారంభించినప్పుడు, స్వింగ్ అతని బలం. నేటికీ దానిని నమ్ముకున్నాడు. కానీ, ఇటీవల అతని ప్రదర్శన చాలా పేలవంగా ఉంది. భువనేశ్వర్ టెస్ట్ క్రికెట్‌లో తన స్వింగ్ బౌలింగ్‌ను కూడా నిరూపించుకున్నాడు. అయితే, దురదృష్టవశాత్తు భువీ గాయాల కారణంగా చాలాసార్లు జట్టులోకి, వెలుపల వస్తూ వెళ్తున్నాడు. 2018లో గాయం కారణంగా, భువీ టెస్ట్ క్రికెట్ వంటి సుదీర్ఘ ఫార్మాట్‌లకు దూరం కావడం ప్రారంభించాడు. అప్పటి నుంచి అతనికి ఒక్క టెస్టులో కూడా ఆడే అవకాశం రాలేదు. ఇప్పుడు భువీకి టెస్టు క్రికెట్ ముగిసినట్టేనని తేలిపోయింది. భువనేశ్వర్ కుమార్ భారత్ తరపున మూడు ఫార్మాట్లలో ఆడాడు. భువనేశ్వర్ కుమార్ భారత్ తరపున 21 టెస్టుల్లో 63 వికెట్లు, 121 వన్డేల్లో 141 వికెట్లు, 87 టీ20ల్లో 90 వికెట్లు పడగొట్టాడు. టెస్టు మ్యాచ్‌ల తర్వాత ఇప్పుడు వన్డే, టీ20 జట్ల నుంచి కూడా అతడిని తప్పించారు. వృద్ధిమాన్ సాహా చాలా మంచి వికెట్ కీపర్. అయితే, అతనికి టెస్టు క్రికెట్‌లో ఆడే అవకాశం రాలేదు. సాహా 2010లో దక్షిణాఫ్రికాపై టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. అప్పటి నుంచి సాహా కేవలం 40 టెస్టు మ్యాచ్‌లు మాత్రమే ఆడగలిగాడు. 40 ఏళ్ల వృద్ధిమాన్ సాహాకు సంబంధించి, భారత జట్టు మేనేజ్‌మెంట్ సెలెక్టర్లకు వారి భవిష్యత్తు ప్రణాళికలలో చేర్చలేదు. 2022లో శ్రీలంకతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో మొండిచేయి చూపించారు. ఇప్పుడు మళ్లీ టెస్టు జట్టులోకి పునరాగమనం చేయగలడన్న ఈ ఆటగాడి ఆశలు దాదాపుగా ముగిశాయి. సాహా టెస్ట్ కెరీర్ గురించి మాట్లాడితే, అతను 40 టెస్టుల్లో 29.41 సగటుతో 1353 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతని బ్యాట్ నుంచి 3 సెంచరీలు, 6 అర్ధ సెంచరీలు కనిపించాయి. చెన్నైలో ఇంగ్లండ్‌పై కరుణ్ నాయర్ ట్రిపుల్ సెంచరీ చేసినపుడు కరుణ్ నాయర్ లాంగ్ హార్స్ అని అనిపించినా, ఆ తర్వాత పరిస్థితులు మారిపోయాయి. ట్రిపుల్ సెంచరీ చేసిన తర్వాత, అతను రాణించలేకపోయాడు. అందుకే అతను జట్టు నుంచి తొలగించారు. కరుణ్ నాయర్ నవంబర్ 2016లో ఇంగ్లండ్‌పై తన అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత అతను చివరిసారిగా మార్చి 2017లో ఆస్ట్రేలియాతో ఆడాడు. అతను తన కెరీర్‌లో కేవలం 6 టెస్టు మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. 62.33 సగటుతో 374 పరుగులు చేశాడు. టెస్టుల్లో అతని అత్యధిక స్కోరు 303 పరుగులు.టీమిండియా ఫాస్ట్ బౌలర్ ఇషాంత్ శర్మ అంతర్జాతీయ కెరీర్ దాదాపుగా ముగిసింది. ఇషాంత్ శర్మ చివరిసారిగా నవంబర్ 2021లో న్యూజిలాండ్‌తో జరిగిన కాన్పూర్ టెస్టులో కనిపించాడు. ఆ మ్యాచ్‌లో ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. నవంబర్ 2021లో న్యూజిలాండ్‌తో కాన్పూర్ టెస్ట్ ఆడిన తర్వాత, ఇషాంత్ శర్మకు మళ్లీ టీమ్ ఇండియాకు ఆడే అవకాశం ఇవ్వలేదు. టీమ్ ఇండియాలో పోటీ నిరంతరం పెరుగుతోంది. షమీ, బుమ్రా, సిరాజ్ లాంటి బౌలర్లు టెస్టు ఫార్మాట్‌లో రాణిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో టీమ్ ఇండియా నుంచి ఇషాంత్ శర్మ కార్డు కట్ అయింది. ఇషాంత్ శర్మ 100కి పైగా టెస్టులు ఆడాడు. అందులో అతను తన పేరిట 311 వికెట్లు లిఖించుకున్నాడు. ఇషాంత్ శర్మ ఇప్పుడు ఐపీఎల్‌లో మాత్రమే కనిపిస్తున్నాడు. దీంతో ఇప్పుడు ఈ ఆటగాడు అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ చేయాల్సిందేనని తెలుస్తోంది.

# గిల్‌ను కాదని బుమ్రాకు అందుకే పగ్గాలు: రోహిత్ శర్మ

**అక్షిత ప్రతినిధి :**

బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్, న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌కు ప్రకటించిన భారత జట్టులో పెద్దగా మార్పులేమి లేవు. బంగ్లాతో సిరీస్‌కు 16 మందితో కూడిన భారత జట్టును ప్రకటించగా, కివీస్ సిరీస్‌కు మాత్రం యశ్‌దయాల్‌ను తప్పించి 15 మందితో కూడిన జట్టును వెల్లడించింది. అయితే ఆటగాళ్ల పేర్లు కాకుండా జట్టు ప్రకటనలో ఓ ప్రధాన మార్పు ఉంది. జస్‌ప్రీత్ బుమ్రా వైస్‌కెప్టెన్‌గా పేర్కొంది. బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌కు ఎంపిక చేసిన భారత జట్టులో వైస్ కెప్టెన్ ఎవరనే విషయాన్ని బీసీసీఐ పేర్కొనలేదు. అంతకుముందు శ్రీలంక పర్యటనకు ఎంపిక చేసిన జట్టుకు మాత్రం శుభ్‌మన్ గిల్‌ను వైస్‌కెప్టెన్‌గా నియమించింది. టీ20, వన్డే ఫార్మాట్లకు గిల్‌ను ఉపసారథిగా ఎంపిక చేసింది. అన్నిఫార్మాట్లు ఆడే ప్లేయర్‌కు సారథి బాధ్యతలు అందివ్వాలనే ఉద్దేశంతో, భవిష్యత్ సారథిగా గిల్‌ను సిద్ధం చేస్తున్నామని బీసీసీఐ పరోక్షంగా పేర్కొంది.



కానీ లంక పర్యటనతోనే ఆ ఆలోచన ముగిసింది. తాజాగా, బుమ్రాను వైస్‌కెప్టెన్‌ను చేసింది. దీని గురించి మీడియా సమావేశంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. మూడు టెస్టుల సిరీస్‌లో భాగంగా రేపటి నుంచి బెంగళూరు వేదికగా తొలి టెస్టు ప్రారంభం కానున్న నేపథ్యంలో రోహిత్ మీడియాతో మాట్లాడాడు."బుమ్రా ఎంతో క్రికెట్ ఆడాడు. అతను ఆటను బాగా అర్థం చేసుకుంటాడు. బుమ్రా ఎంతో తెలివైనవాడు. దీని గురించి వ్యూహాత్మకంగా ఎక్కువగా చెప్పలేను. ఎందుకంటే అతను ఓ టెస్టు, కొన్ని టీ20లకు మాత్రమే కెప్టెన్సీ చేశాడు" "జట్టుకు ఏం అవసరమో బుమ్రా గొప్పగా అర్థంచేసుకుంటాడు. నాయకుడు కావాల్సిన పరిస్థితిలో బుమ్రా ముందుకు వస్తాడు. గత కొన్నాళ్లుగా అతను నాయకత్వ సమూహంలో ఉన్నాడు. యువ బౌలర్లకు మార్గనిర్దేశకం చేయడంలో, జట్టు ముందుకు సాగడంపై అంతర్గతంగా జరిగే చర్చలో బుమ్రా ఎప్పుడూ ఉంటాడు" అని రోహిత్ పేర్కొన్నాడు. కాగా, తొలి టెస్టుకు వర్షం ముప్పు పొంచిఉంది.

# తుదిజట్టులోకి సర్ఫరాజ్ చోటు దక్కేనా!

**అక్షిత ప్రతినిధి :**

బంగ్లాదేశ్‌ను టెస్టు, టీ20 ఫార్మాట్‌లో క్లీన్‌స్వీప్ చేసిన భారత్ స్వదేశంలో మరో సిరీస్‌కు సిద్ధమైంది. బుధవారం నుంచి న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. బెంగళూరు వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్తుకు అవకాశాలు మెరుగుపర్చుకోవాలంటే ఈ సిరీస్ టీమిండియాకు ఎంతో కీలకం కానుంది. ప్రస్తుతం డబ్ల్యూటీసీలో భారత్ అగ్రస్థానంలో ఉంది. మరోవైపు శ్రీలంక పర్యటనలో ఘోరపరాజయం చవిచూసిన న్యూజిలాండ్ ఈ సిరీస్‌ను అయినా దక్కించుకోవాలని పట్టుదలతో సన్నద్ధమవుతోంది. గాయం కారణంగా కీలక బ్యాటర్ కేన్ విలియమ్సన్ దూరమవ్వడం కివీస్‌కు ప్రతికూలంగా మారింది. అయితే భారత గడ్డపై ఇప్పటివరకు న్యూజిలాండ్ ఒక్కసారి కూడా వన్డే, టెస్టు సిరీస్ గెలవలేదు. మొత్తంగా ఇప్పటివరకు ఇరు జట్లు 62 టెస్టుల్లో తలపడగా భారత్ 22, న్యూజిలాండ్ 13 గెలిచాయి. 27 టెస్టులు డ్రాగా ముగిశాయి. కాగా, తొలి టెస్టు ప్రారంభానికి ముందు భారత్‌కు ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ మెడనొప్పితో బాధపడుతున్నట్లు తెలిసింది. మెడనొప్పి కారణంగా గిల్ అసౌకర్యంగా తలను కదిలిస్తున్నాడని, ప్రస్తుతం ఫిజియో పర్యవేక్షణలో ఉన్నాడని జాతీయ మీడియా పేర్కొంది. రేపటి ఉదయానికి గిల్ పూర్తిగా కోలుకోలేకపోతే, సర్ఫరాజ్ ఖాన్‌ను తుదిజట్టులోకి తీసుకోవాలని టీమిండియా మేనేజ్మెంట్ భావిస్తుందని సమాచారం. ఇటీవల ఇరానీ కప్‌లో సర్ఫరాజ్ ఖాన్ డబుల్ సెంచరీ సాధించాడు. బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌కు ఎంపికైనప్పటికీ తుదిజట్టులో సర్ఫరాజ్‌కు అవకాశం దక్కలేదు. ఇరానీ కప్ ఆడమని, రెండో టెస్టుకు ముందు అతన్ని జట్టు నుంచి బీసీసీఐ విడుదల చేసింది. అయితే సీనియర్ కేఎల్ రాహుల్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో న్యూజిలాండ్‌తో జరగనున్న తొలి టెస్టులోనూ సర్ఫరాజ్ నిరాశే ఎదురవుతుందని భావించారంతా. కానీ గిల్‌కు గాయమవ్వడంతో సర్ఫరాజ్‌కు ప్లేయింగ్ 11లో చోటు దక్కే అవకాశం వచ్చింది. కాగా, గిల్ గాయంపై బీసీసీఐ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌కు ఎంపికైన భారత జట్టు:
రోహిత్ శర్మ(కెప్టెన్), జస్‌ప్రీత్ బుమ్రా(వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్.

# ఆలయాల సందర్శనకు ప్రత్యేక రైలు

## కర్నాటకలో 9 రోజుల పర్యటనకు ప్యాకేజీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఇండియన్ రైల్వేస్- భారత్ గౌరవ్ రైలు పథకం కింద మొట్టమొదటి మరియు ఏకైక ప్రైవేట్ సెక్టార్ సర్వీస్ ప్రొవైడర్ సౌత్ స్టార్ రైల్, మరియు టూర్ టైమ్స్. భారతదేశం యొక్క అతిపెద్ద టూరిస్ట్ రైలు సర్వీస్ ఆపరేటర్, కర్నాటకకు ప్రత్యేక రైలును ప్రకటించింది. ఇది ప్రజలకు కర్ణాటక ఆలయాలను సందర్శించ డానికి అవకాశం కల్పిస్తుంది. 09 రోజుల అన్నీ కలిసిన ప్యాకేజీ పర్యటన డిసెంబర్ 05న ప్రారంభమవుతుంది మరియు బుకింగ్‌లు తెరవబడి ఉన్నాయి.ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ నుండి ప్రయాణికులు ఎక్కవచ్చు. 09 రోజుల వ్యవధిలో, ప్రయాణం కర్ణాటకలోని అత్యంత ప్రముఖ దేవాలయాలు - నవబృందావనం, గోకర్ణ, మురుడేశ్వర్, కొల్లూరు, శృంగేరి, హెురనాడు, ధర్మస్థల, కుకి సుబ్రమణ్య, మైసూర్, శ్రీరంగపట్నం, మేల్కోటేలను సందర్శించవచ్చు.

డిసెంబర్ 9, సోమవారం - ధర్మస్థల మంజునాథ స్వామి దర్శనంబీ డిసెంబర్ 10, మంగళవారం - కుక్కే సుబ్రమణ్య స్వామి దర్శనం, సర్ప దోషం/ కుజ దోషం పూజ చేసే అవకాశం. ఈ యాత్రలో పాల్గొని గోకర్ణలోని నక్షత్రం, తిథీతో సంబంధం లేకుండా పిండ తర్పణం చేసి మన పూర్వీకుల ఆశీసులు పొందే అవకాశం.పూర్తిగా రైలులో గమ్యస్థానాలు మరియు మార్గాల గురించి సమాచారం కోసం పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్‌లు, కెమెరాలు, ప్రతి కోచ్‌కు టూర్ మేనేజర్ వంటి అనేక రకాల సౌకర్యాలు ఉన్నాయి.ఈ ప్యాకేజీలో ఉల్లిపాయ మరియు వెల్లుల్లి లేకుండా దక్షిణ-భారత వంటకాలు వడ్డిస్తారు. ప్రయాణీకులు గమ్యస్థానాలను సందర్శించేటప్పుడు తమ లగేజీని కోచ్‌లో ఉంచుకోగలుగుతారు, ఎందుకంటే లగేజీకి రక్షణ కల్పించేందుకు ప్రతి కోచ్‌కు సెక్యూరిటీ గార్డులను నియమిస్తారు.ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రజల కోసం గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, గుంటూరు, నల్గొండ, మిర్యాలగూడ, సికింద్రాబాద్‌లలో రైలు ఎక్కేందుకు వీలు కల్పిస్తున్నారు. ఈ ప్రయాణం సీనియర్ సిటిజన్లకు ఒక చక్కటి అవకాశం.ప్రయాణ సమయంలో నిర్ధా రించబడిన ప్రదేశాల్లో వసతి కలిపించబడుతుంది. అలాగే ప్రయాణీకులకు కార్డులు ఇవ్వబడతాయి. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ ప్రయాణం కోసం లీవ్ ట్రావెల్ కన్సెషన్ ని ఉపయోగించవచ్చు మరియు రీయింబర్స్‌మెంట్ క్లెయిమ్ చేసుకొనవచ్చు. ప్యాకేజీ థర్డ్ ఏసీకి రూ. 33,000/-, థర్డ్ ప్రీమియం రూ. 37,000/- మరియు సెకండ్ ఏసీకి రూ. 40,000/- తో ప్రారంభమవుతుంది. ప్రయాణికులు www.traintour.in లేదా 93550 21516 ద్వారా బుకింగ్‌లు చేయవచ్చు.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## బిజినెస్..

# దీపావళి నాటికి తగ్గనున్న విమాన చార్జీలు

**న్యూఢిల్లీ,**

ప్రస్తుత పండుగ సీజన్‌లో భారీగా పెరిగిన విమాన టికెట్ చార్జీలు దీపావళి నాటికి తగ్గే అవకాశాలున్నాయి. దివాళీ, ఛత్ పూజ నాటికి దేశవ్యాప్తంగా విమాన టికెట్ ధరలు గతేడాదితో పోలిస్తే 20-25 శాతం వరకు తగ్గనున్నాయని అంచనా ట్రావెల్ పోర్టల్ ఇక్సిగో అంచనావేస్తున్నది. సామర్థ్యాన్ని పెంచుకోవడం, ఇటీవలకాలంలో చమురు ధరలు దిగిరావడంతో విమాన చార్జీలు తగ్గించడానికి పలు విమానయాన సంస్థలు కసరత్తు చేస్తున్నాయని తెలిపింది. బెంగళూరు-కోల్‌కతాల మధ్య విమాన చార్జీలు సరాసరిగా 38 శాతం వరకు తగ్గనుండగా, చెన్నై-కోల్‌కతాల మధ్య 36 శాతం, ముంబై-ఢిల్లీల మధ్య 34 శాతం, ఢిల్లీ-కోల్‌కతా, హైదరాబాద్-ఢిల్లీల మధ్య టికెట్ ధరలు 32 శాతం వరకు తగ్గనున్నాయి.

# హెచ్‌సీఎల్ టెక్ లాభం 4,235 కోట్లు

**న్యూఢిల్లీ,**

హెచ్‌సీఎల్ టెక్నాలజీ ఆశాజనక ఆర్థిక ఫలితాలను అందుకున్నది. సెప్టెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.4,235 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ఆర్జించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.3,832 కోట్ల లాభంతో పోలిస్తే 10.51 శాతం వృద్ధిని కనబరిచింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.26,672 కోట్లుగా ఉన్న సంస్థ ఆదాయం రూ.26,672 కోట్లకు ఎగబాకింది. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో, ఎండీ విజయకుమార్ మాట్లాడుతూ..డాటా, కృత్రిమ మేధస్సు, డిజిటల్ ఇంజినీరింగ్ వంటి టెక్నాలజీ సేవలకు డిమాండ్ అధికంగా ఉన్నదని, ఈ విభాగం నుంచి అధికంగా ఆర్డర్లు వస్తున్నాయన్నారు.

# యువకుడు అదృశ్యం

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ రవీందర్

పెన్ పహాడ్ అక్షిత ప్రతినిధి :



యువకుడు అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోనిసింగారెడ్డిపాలెం గ్రామంలో చోటుచేసుకుంది ఎస్సై పేరిక రవీందర్ తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన పచ్చిపాల లింగరాజు ఈనెల 13న మధ్యాహ్నం సమయంలో తన అత్త గారి గ్రామమైన చివ్వెంల మండలం తిమ్మాపురం గ్రామానికి వెళ్తున్నానని బయలుదేరి ఇంతవరకు అక్కడకు వెళ్ళలేదని, అతని వద్ద ఫోన్ కూడా లేదని బంధువులకు ఫోన్ చేసిన ఆచూకీ లభించలేదని యువకుని తండ్రి పచ్చిపాల మల్లయ్య అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు తెలిపారు...

# నవంబర్ 13న వయనాడ్ ఉప ఎన్నిక

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ రాజీనామా నేపథ్యంలో వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక షెడ్యుల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. నవంబర్ 13వ తేదీన ఈ లోక్‌సభ నియోజకవర్గ ఉప ఎన్నికను నిర్వహించనున్నట్లు సీఈసీ వెల్లడించింది. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాజీవ్ కుమార్ మంగళవారం న్యూఢిల్లీలో ప్రకటించారు. అదే సమయంలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని అసెంబ్లీ, లోక్‌సభ ఉప ఎన్నికల షెడ్యూల్‌ను సైతం ఆయన విడుదల చేశారు. ఆ క్రమంలో నవంబర్ 13వ తేదీన వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు తెలిపారు. రాహుల్ రాజీనామా నేపథ్యంలో ఆయన సోదరి ప్రియాంక అక్కడి నుంచి పోటీ చేస్తారని పార్టీ ఇప్పటికే ప్రకటించింది.

# పంజాబ్‌లో నాలుగు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నిక

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను మంగళవారంనాడు ప్రకటించిన ఎన్నికల కమిషన్ ఇదే సమయంలో పంజాబ్ లోని నాలుగు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల తేదీని ప్రకటించింది. నవంబర్ 13న పోలింగ్ నిర్వహించి, నవంబర్ 23న ఫలితాలను ప్రకటిస్తామని తెలిపింది. మహారాష్ట్ర, జార్ఖాండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా ఇదే రోజున ప్రకటించనున్నారు. పంజాబ్‌లో ఉప ఎన్నికలు జరుగనున్న నాలుగు అసెంబ్లీ స్థానాల్లో డేరాబాబా నానక్, చబ్బేవాల్, గిదడ్బాహ, బర్నాలా నియోజవర్గాలు ఉన్నాయి. సుఖ్జిందర్ సింగ్ రాంధ్వా రాజీనామాతో డేరాబాబా నానక్‌లోనూ, డాక్టర్ రాజ్ కుమార్ రాజీనామాతో చబ్బేవాల్ నియోజకవర్గంలోనూ, అమరిందర్ సింగ్ రజా వారింగ్ రాజీనామాతో గిదడ్బాహలోనూ, గుర్మీత్ సింగ్ మీత్ హయర్ రాజీనామాతో బర్నాలాలోనూ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి.

పల్లెపండగ కార్యక్రమంలో ప్రధాని ఫోటో మిస్

# అధికారుల తీరుపై పవన్ మండిపాటు

అమరావతి, అక్షిత ప్రతినిధి :

కేంద్ర నిధులతో చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమానికి సంబంధించిన సైన్ బోర్డులు, ఫ్లెక్సీలు, హోర్డింగ్ లలో ప్రధాని మోదీ ఫోటో లేకపోవడంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వాల్ పెయింట్లపై ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాటు చేయని విషయం ఉప ముఖ్యమంత్రి ఖజీలిజీని ఐజీ÷ూజీని దృష్టికి వచ్చింది. ఫ్లలె పండుగ వారోత్సవాలకు సంబంధించిన ప్రతి ఫ్లెక్సీ, వాల్ పెయింట్, సిటిజన్ నాలెడ్జ్ బోర్డులపైన కచ్చితంగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆంధప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అధికార చిహ్నం, పంచాయతీరాజ్ శాఖ లోగో, ఉపాధి హామీ పథకం లోగో ఉండేలా చూడగలరు. ఖచ్చితంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ కార్యక్రమాల్లో ఈ ప్రోటోకాల్ పాటించాలి. అలాగే సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, అధికార యంత్రాంగం ఈ విషయంలో పర్యవేక్షణ చేయాల్సిందిగా ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు' అంటూ స్వయంగా పవన్ కళ్యాణ్ పోస్ట్ చేశారు. సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన హోర్డింగ్స్, వాల్ పోస్టర్స్ రెడీ చేసేటప్పుడు అధికారులు ఒకటికి నాలుగైదు సార్లు చెక్ చేసుకుంటూ ఉంటారు. యాడ్ రెడీ అయ్యాక సంబంధిత శాఖ కమీషనర్ లేదా డైరెక్టర్ ఓకే చేశాక మాత్రమే దాన్ని రిలీజ్ చేస్తారు. అలాంటిది ఇంత ముఖ్యమైన హోర్డింగ్స్ రిలీజ్



చేసేటప్పుడు ఏకంగా ప్రధాని మోదీ ఫోటో పెట్టకపోవడం అనేది పెద్ద విషయమే. ఇది పొరపాటుగా జరిగిందా లేక ఉద్దేశపూర్వకంగానే మోదీ ఫోటో లేపేసారా అనేది తెలియాల్సి ఉంది. పొరబాటున జరిగిన విషయమైతే పవన్ కళ్యాణ్ బహిరంగంగా ఈ విషయాన్ని ప్రస్తావించాల్సిన అవసరం లేదనే వాదన కూడా వినిపిస్తోంది.

# పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

## పిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్

సూర్యాపేట: అక్షిత ప్రతినిధి :




గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజురియంబర్స్ మెంట్ ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని పిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ అన్నారు. నేటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 8వేల కోట్లకు పైగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యంతో చర్చలు జరిపి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం త్వరలో చూపాలన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లెనిన్ నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం అనుసరించిన విద్యార్థి వ్యతిరేక విధానాలను నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. గత మూడేళ్లుగా ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే కొన్ని ప్రవేశ పరీక్షలు పూర్తి అయిన ఉన్నత చదువులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నారన్నారు. పేద విద్యార్థులు అప్పులు చేసి మరి సర్టిఫికెట్స్ తీసుకుంటున్నారన్నారు. ఒక పక్క విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు ఆయా కళాశాల యాజమాన్యాలు అప్పులతో కళాశాల నడిపిస్తున్నాయన్నారు. జీతాలు చెల్లించలేమని సోమవారం నుండి కళాశాల బందుకు పిలుపునిచ్చారు అన్నారు. దీనిపై ప్రభుత్వం యాజమాన్యంతో చర్చించి పేద విద్యార్థులకు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో డిగ్రీ మరియు పీజీ కళాశాల కంటే ప్రైవేట్ రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు ఎక్కువగా ఉన్నారన్నారని, ప్రభుత్వ మొండి వైఖరి వలన వారు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్, స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు ప్రారంభం చేస్తునే విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజులను విడుదల చేయకపోవడం దుర్మార్గం అన్నారు. తెలంగాణలో ఉన్నత విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించి విద్యను నీరుగార్చే ప్రయత్నం ప్రభుత్వం చేయడం దారుణం అన్నారు. కాబట్టి తక్షణమే ప్రభుత్వం పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో పిడిఎస్ యు జిల్లా నాయకులు విజయ్ రెడ్డి, నగేష్, వివేక్, సన్నీ, కుమారి, సాయిరాం, రేణుక, పూజ పాల్గొన్నారు.

# నేడు ఎపి కేబినేట్ భేటీ

## పలు కీలక నిర్ణయాలపై చర్చ

అమరావతి, అక్షిత ప్రతినిధి :

చంద్రబాబు ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేస్తూ వస్తుంది. ఆ క్రమంలో దీపావళి పండగ వేళ.. మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతుంది. అందుకోసం బుధవారం అంటే.. అక్టోబర్ 16వ తేదీ ఉదయం సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పలు కీలక ప్రతిపాదనలపై చర్చించి.. ఓ నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తుంది. వరదప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్‌లో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపుపై నిర్ణయించే అవకాశముందని సమాచారం. అలాగే చెత్త పన్ను రద్దు ప్రతిపాదనపై చర్చించి ఓ నిర్ణయం తీసుకోనుంది. ఇక 13 కొత్త మున్సిపాలిటీల్లో 190 పోస్టుల భర్తీ ప్రతిపాదనపై ఈ కేబినెట్ భేటీలో చర్చించనుంది. రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు పాలక మండళ్ల నియామకంలో చట్ట సవరణ చేసేందుకు పలు ప్రతిపాదనకు రానున్నాయి. వాటిపై చర్చించి.. కేబినెట్ ఓ నిర్ణయం తీసుకోనుంది.దేవాలయాల పాలక మండలిలో 15 నుంచి 17 మందికి పెంచే ప్రతిపాదనపై చర్చించి ఓ కీలక నిర్ణయం తీసుకోనుంది. పాలక మండళ్లలో ఇద్దరు బ్రాహ్మణులను సభ్యులుగా నియమించే అంశంపై ఈ సందర్భంగా చర్చించనుంది. దేవాలయాల్లో ఛైర్మన్ సహా 17 మంది పాలక మండలి సభ్యుల నియామకానికి పచ్చ జెండా ఊపే అవకాశముందని తెలుస్తుంది. రాష్ట్రంలో స్వర్ణకారుల వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుకు ఈ క్యాబినెట్‌లో ఆమోదముద్ర పడనుంది. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రభుత్వ జిఓలు ఉండే ఐనీతిస.జూ.ఐనీల.తిని వెబ్‌సైట్‌ను తిరిగి పునరుద్ధరించాలని నిర్ణయించింది. వైసీపీ హయాంలో అప్ లోడ్ చేయకుండా మాన్యువల్‌గా జారీ చేసిన జీవోలను సైతం జీవో ఐఆర్ సైట్లో అప్ లోడ్ చేయాలని ఈ కేబినెట్‌లో నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తుంది. వైసీపీ హయాంలో రహస్యంగా ఇచ్చిన జీవోలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచేందుకు సైట్‌లో ప్రత్యేక బటన్ తీసుకు రావాలని చంద్రబాబు ప్రభుత్వం యోచిస్తుంది. గత ప్రభుత్వం జారీ చేసిన అక్రమ జీవోలు, అడ్డగోలు నిర్ణయాలను ప్రజల ముందు ఉంచాలని ప్రభుత్వం భావిస్తుంది. ఇక యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ ద్వారా వచ్చే కేసులను త్వరిత గతిన పరిష్కరించేందుకు స్పెషల్, ఫాస్ట్ ట్రాక్ న్యాయస్థానాలు ఏర్పాటు చేసేందుకు ఈ కేబినెట్‌లో నిర్ణయం తీసుకోనుందని తెలుస్తుంది. అలాగే రాష్ట్రంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాలకు సంబంధించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుపై కేబినెట్‌లో చర్చించి ఆమోదించే అవకాశం ఉంది. అదే విధంగా వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి పలు కీలక నిర్ణయాలకు సవరణలు చేయనుంది. వరదలు వచ్చిన ప్రాంతంలో తనకా... స్టాంపు డ్యూటీ మాఫీ తదితర అంశాలపై ఈ కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనుంది. నూతన ప్రభుత్వం రూపొందించిన పాలసీలపై ఈ కేబినెట్‌లో చర్చించి.. వాటికి సైతం ఆమోద ముద్ర వేసే అవకాశముందని సమాచారం.

# ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



రాష్ట్రంలో విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లను వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.గురుకుల భవనాలకు అ÷-దదె చెల్లిస్తలేరు. కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తలేరు. కనీసం అన్నం పెట్టలేని స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారిందని కేటీఆర్ విమర్శించారు. చదువు పక్కనపెట్టి విద్యార్థులు, కాలేజీ యాజమాన్యాలు రోడ్లపై ధర్నాలు చేసే దుస్థితి తెచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పీజీ ప్రైవేట్ కాలేజీలను నిరవధికంగా మూసివేయటంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు చెల్లించకుండా పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేసే కాంగ్రెస్ సర్కార్ దగ్గర అ÷-దదె, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఇవ్వటానికి పైసలు లేవా? రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేడు, ముఖ్యమంత్రికి విద్యారంగంలో సమస్యలను తెలుసుకునే ఓపిక లేదు. రాష్ట్రంలో విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాల్సిందిపోయి.. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపించే పనిలోనే ముఖ్యమంత్రి బిజీగా ఉన్నాడు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాట మాడుతోంది. ఢిల్లీకి మూటలు పంపించటంపై ఉన్న శ్రద్ధ.. విద్యార్థులకు మేలు చేయటంలో లేదా? కాలేజీలు నిరవధికంగా బంద్ చేస్తామని హెచ్చరించినా, సర్కారుకు చీమ కుట్టినట్లైనా లేదా? వెంటనే రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు చెల్లించాలి. విద్యార్థులకు అన్యాయం చేస్తామంటే బీఆర్ఎస్ సహించదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

# జీవో నెంబర్ 24ను కొట్టేసిన ఎపి హైకోర్టు

అమరావతి, అక్షిత ప్రతినిధి :

ప్రైవేట్ అన్ ఎయిడెడ్ విద్యా సంస్థలలో ఒకటో తరగతిలో 25 శాతం విద్యార్థులకు రిజర్వేషన్ ఇవ్వాలంటూ జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టు కొట్టివేసింది. అమ్మఒడి ఇస్తుండటంతో ఒకటో తరగతిలో 25 శాతం వరకు పిల్లలను చేర్చుకోవాలని 2023-24 సంవత్సరంలో జీవో నెంబర్ 24ను గత ప్రభుత్వం జారీ చేసింది. 2022-23 సంవత్సరంలో ఈ ఆదేశాలపై జారీ చేసిన మెమోను కోర్టులో విద్యా సంస్థలు సవాల్ చేశాయి. కోర్టులో విచారణ జరుగుతుండగానే 2023-24 సంవత్సరంలో ఒకటో తరగతిలో 25 శాతం మంది పిల్లలను ప్రభుత్వం సూచించిన వారిని చేర్చుకోవాలని జీవో జారీ అయ్యింది. ఈ జోవోను సవాల్ చేయడంతో అప్పట్లో అడ్మిషన్లు అన్నీ తుది తీర్పుకు లోబడి ఉంటాయని హైకోర్టు స్పష్టం చేసింది. పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరుగగా... జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 24ను కొట్టివేస్తూ న్యాయస్థానం తుది తీర్పు ఇచ్చింది. ఈ జోవో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా హక్కు చట్టానికి పూర్తి భిన్నంగా ఉందని తీర్పులో పేర్కొంది. జీవో నెంబర్ 24 అన్ని చట్టాలను కూడా ఉల్లంఘించే విధంగా ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. అయితే జగన్ ప్రభుత్వం అనాలోచిత చర్యలతో 15 వేల మంది విద్యార్థుల భవితవ్యం అయోమయంలో పడిందన్నారు. వీరిని కొనసాగించాలా లేదా అనే అంశంపై గందరగోళం నెలకొంది. రెండు సంవత్సరాలు చదువు చెప్పినందుకు ఫీజు ఎవరిస్తారని విద్యా సంస్థలు అడుగుతున్న పరిస్థితి.

# పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్య

సంతబొమ్మాళి,

మలగాం పంచాయతీ కుమందానివాని పేటకు చెందిన దెక్కల రాజు భార్య దుర్గమ్మ తన ఇద్దరు పిల్లలకు విషమిచ్చి చంపింది. ఆపై తాను కూడా ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. కుమందాని వాని పేటకు చెందిన దెక్కల రాజు రోజూ శ్రీకాకుళం లో పని చేస్తూ ఇంటికి వస్తూ ఉంటారు. రోజూ మాదిరిగానే ఈరోజు తెల్లవారుజామున రాజు ఇంటికి వచ్చి భార్య దుర్గమ్మను తలుపు తీయమని అడిగితే.. ఆమె తలుపు తీయలేదు. దీంతో ఆయనకు అనుమానం వచ్చి దుర్గమ్మ తల్లి గొర్జింగి ఆదెమ్మకు విషయం చెబితే.. ఆమె వచ్చి తలుపు తీసి చూసేసరికి దుర్గమ్మ పిల్లలు బాలాజీ (10) రిషి (8) విగత జీవులుగా పడి ఉన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# కంగువా డబ్బింగ్‌లో ఎఐ ఉపయోగం

## నిర్మాత కేఈ జ్ఞానవేల్ ఆసక్తికర విషయం వెల్లడి

సూర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'కంగువా' శివ దర్శకత్వంలో రూపొందుతుంది. నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా గురించి నిర్మాత కేఈ జ్ఞానవేల్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. తాజాగా ఎక్స్ వేదికగా నెటిజన్లతో ముచ్చటించిన ఆయన 'కంగువా'లో ఏఐని ఉపయోగించినట్లు చెప్పారు. 'కంగువా'ను ఏకంగా 8 భాషల్లో ఒకేసారి రిలీజ్ చేయనున్న సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన నిర్మాత ఓ విషయం పంచుకున్నారు. తమిళ వెర్షన్‌కు సూర్య డబ్బింగ్ చెప్పగా.. మిగతా భాషల్లో ఏఐ సాయంతో డబ్బింగ్ పనులు పూర్తి చేయనున్నాం. డబ్బింగ్ పనుల కోసం కోలీవుడ్‌లో ఏఐని ఉపయోగించడం ఇదే తొలిసారి. ఇటీవల విడుదలైన 'వేట్టయన్'లో అమితాబ్‌బచ్చన్ వాయిస్‌లో మార్పుల కోసం ఏఐను ఉపయోగించారు. ఇప్పుడు పూర్తిగా డబ్బింగ్ కోసం మేం దీన్ని ప్రయోగిస్తున్నాం. ఇది విజయవంతమవుతుందని భావిస్తున్నాం. ఈ చిత్రం అన్ని ప్రధాన భారతీయ భాషలతో పాటు ఇంగ్లిష్, ఫ్రెంచ్, స్పానిష్‌లలో విడుదల కానుంది. చైనీస్, జపనీస్ విడుదల తేదీలను కూడా త్వరలోనే ప్రకటిస్తాం అని నిర్మాత జ్ఞానవేల్ చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ.1000 కోట్ల కలెక్షన్స్ చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు నిర్మాత ఇటీవల చెప్పారు. పార్ట్ 2, పార్ట్ 3 కథలు సిద్ధంగా ఉన్నాయని.. పార్ట్ 1 విజయం ఆధారంగా వాటిని తెరకెక్కించేలా ప్లాన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సినిమా సూర్యని మరో స్థాయికి తీసుకెళ్తుందని నమ్ముతున్నట్లు చెప్పారు. యాక్షన్‌తోపాటు ఎమోషన్స్‌కు ఇందులో అధిక ప్రాధాన్యం ఉందన్నారు. త్రీడీలోనూ అలరించనున్న ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. కంగ అనే ఓ పరాక్రముడి కథతో ఈ సినిమా సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇందులో సూర్య ఆరు భిన్నమైన అవతారాల్లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. దిశా పఠానీ కథానాయిక. బాబీ డియోల్ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు.

# సందీప్ కిషన్ హీరోగా మజాకా

ఈ మధ్యన రవితేజ వరుస చిత్రాలు విడుదలైనా ఏదీ సరిగ్గా విజయం సాధించలేదు. 'ధమాకా' ఒక్కటే హిట్‌గా నిలిచి వంద కోట్ల క్లబ్‌లో చేరింది. దాంతో ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన నక్కిన త్రినాథరావు పై టాలీవుడ్‌లో హీరోలకు నమ్మకం పెరిగింది. ఇప్పుడు ఆయన 'మజాకా' సినిమా తీస్తున్నారు. సందీప్ కిషన్ హీరోగా నటిస్తున్నారు. ఈ సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. 'మజాకా' తరవాత నక్కిన త్రినాథరావు రవితేజతో ఓ మరో సినిమా చేయబోతున్నట్టు టాలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. అందుకు సంబంధించిన కథ కూడా సిద్ధం చేసుకొన్నట్టు సమాచారం. 'ధమా?కా' విడుదలైన వెంటనే నక్కిన త్రినాథరావుతో మరో సినిమా చేయడానికి రవితేజ ఆసక్తి చూపించారు. అయితే.. రవితేజ చేతిలో అప్పటికే చాలా సినిమాలున్నాయి. మరోవైపు నక్కిన త్రినాథరావు కూడా వేరే నిర్మాతల దగ్గర అడ్వాన్సు తీసుకొన్నారు. అందుకే రవితేజతో సినిమా కాస్త ఆలస్యమైంది. అయితే 'మజాకా' పూర్తయిన వెంటనే రవితేజతో సినిమా ఉండబోతోందని ఇన్ సైడ్ వర్గాలు నుంచి సమాచారం. 'ధమాకా' సమయంలోనే రవితేజకు మరో లైన్ చెప్పి 'ఓకే' చేయించుకొన్నాడు నక్కిన. 'మజాకా' పనులు ఓ వైపు జరుగుతున్నా, మరో రైటింగ్ టీమ్ తో రవితేజ కథపై చర్చలు జరుగుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ప్రస్తుతం రవితేజ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల రవితేజకు ఆపరేషన్ జరగడం వల్ల, ఆ సినిమా షూటింగ్‌కు కాస్త బ్రేక్ ఇచ్చారు. అయితే ఫిబ్రవరి, మార్చ్ నాటికి రవితేజ సినిమా షూటింగ్ పూర్తయ్యే అవకాశాలున్నాయి. వేసవిలో రవితేజ సినిమా విడుదల అవుతుంది. ఆ తరవాత నక్కిన సినిమా పట్టాలెక్కుతుంది. ఈలోగా నక్కిన 'మజాకా' కూడా వచ్చేస్తుంది.





# కెరీర్ ప్రారంభంలో అనేక ఒడిదుడుకులు

## ప్రభాస్ మూవీలో నా బదులు కాజల్ ఎంపిక అలనాటి విషయాలను పంచుకున్న నటి రకుల్

ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు నటి రకుల్ ప్రీత్ సింగ్. తన కెరీర్ ప్రారంభంలో ఎన్నో అవకాశాలు కోల్పోయానని చెప్పిన రకుల్.. గతంలో ప్రభాస్ సినిమా నుంచి తనను తొలగించడం గురించి మరోసారి మాట్లాడారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రభాస్ సినిమాలో తన స్థానంలో కాజల్‌ను తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రభాస్ సరసన ఓ సినిమాలో నాకు అవకాశం వచ్చింది. ఒక షెడ్యూల్‌ను కూడా చిత్రీకరించారు. అప్పుడు నేను దిల్లీలో చదువుకుంటున్నా. దీంతో షెడ్యూల్ పూర్తి కాగానే తిరిగి దిల్లీ వెళ్లిపోయా. అక్కడికి వెళ్లాక రెండో షెడ్యూల్ కోసం ఎన్ని రోజులైనా ఫోన్ రాలేదు. నా స్థానంలో కాజల్‌ను తీసుకున్నట్లు తర్వాత తెలిసింది. నాకు కనీస సమాచారం ఇవ్వకుండా ఆ సినిమా నుంచి తొలగించేశారు. అప్పటికే ప్రభాస్- కాజల్‌ల కాంబినేషన్‌లో ఓ సినిమా వచ్చి మంచి విజయం సాధించింది. దీంతో మరోసారి ఆ జోడి రిపీట్ అయితే బాగుంటుందని భావించిన చిత్రబృందం నన్ను తొలగించి తనను తీసుకుంది. సినిమా అనేది ఓ వ్యాపారం.. ఇందులో కొత్తగా పరిశ్రమకు వచ్చిన అమ్మాయిలకు ఇలా జరగడం సహజమే. నాకు ఎన్నోసార్లు ఇలా జరిగింది. ఒక అవకాశం పోయినా.. దానికి మించింది మన కోసం ఎదురుచూస్తుంటుందని నేను భావిస్తా అని రకుల్ చెప్పారు.గతంలోనూ రకుల్ నెపోటిజం కారణంగా తనకు అవకాశాలు రాలేదని వెల్లడించారు. సినిమా ఛాన్స్‌లు కోల్పోవడం జీవితంలో ఓ భాగం. నాకు దక్కని వాటి గురించి ఆలోచించి సమయం వృథా చేసుకోను. ఏం చేస్తే నేను వ్యక్తిగతంగా ఎదుగుతానో దానిపై శ్రద్ధ పెడతాను. ఒక స్టార్ కిడ్‌కు లభించినంత సులభంగా మిగతా వారికి ఛాన్స్‌లు రావు. అదంతా వారి తల్లిదండ్రుల కష్టం అని రకుల్ వివరించారు. ప్రస్తుతం అజయ్‌దేవగణ్ జంటగా రకుల్‌ప్రీత్ సింగ్ 'దే దే ప్యార్ దే 2'లో నటిస్తున్నారు. విజయవంతమైన 'దే దే ప్యార్ దే'కి కొనసాగింపుగా అన్షుల్ శర్మ దీన్ని తెరకెక్కిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చిలో ఇది విడుదల కానుంది.



# ప్లాస్టిక్ వాడకం తగ్గించమంటే తప్పు పడతారా

## ఎందుకింత నెగెటివీటూ అంటూ అనన్న నాగళ్ల ప్రశ్న

నటి అనన్యా నాగళ్ల సోషల్ మీడియాలో షేర్ చేసిన ఓ వీడియోకు వస్తోన్న విమర్శలపై ఆమె స్పందించారు. ఎందుకింత నెగటివిటీ అంటూ అసహనాన్ని వ్యక్తంచేశారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించమని ఇటీవల నేనొక వీడియో షేర్ చేశా. దాన్ని కొందరు తప్పుబడుతూ విమర్శించారు. ఏదో చిన్న విషయం చెప్పా. నచ్చితే చేయండి.. లేకపోతే లేదు. ఎందుకింత నెగిటివిటీ అని ప్రశ్నించారు. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారింది. ఇటీవల ఆమె స్ట్రా లేకుండా కొబ్బరి బొండం నీళ్లు తాగుతూ కనిపించారు. సాధారణంగా నేను స్టీల్ స్ట్రా వెంట తెచ్చుకుంటాను. అది లేని పక్షంలో ఈ విధంగా కొబ్బరినీళ్లు తాగుతా. ఎ÷-లాస్టిక్ వాడకాన్ని కాస్త తగ్గిద్దాం. చిన్న చిన్న పనులే పెద్ద మార్పులకు శ్రీకారం చుడతాయని రాసుకొచ్చారు. దీనిని చూసిన పలువురు నెటిజన్లు ఆమె అభిప్రాయాన్ని తప్పుబట్టారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary
తెలంగాణ దిక్సూచి
బుధవారం, 16 అక్టోబర్ 2024
పేజీలు : 8

## వివాదాలకు తావివ్వకుండా కమిటీలు




వార్త 8లో

# సన్న, దొడ్డు వడ్లు మిక్స్ చేయొద్దు

- వేర్వేరుగా కోనుగోలు చేయాలి
- కలెక్టర్ నారాయణ రెడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్న వడ్లు, దొడ్డు వడ్లు వేరువేరుగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు.



వార్త 2లో



## బిజెపి సభ్యత్వాలు అందజేస్తున్న రాష్ట్ర నాయకురాలు అనూష

వార్త 8లో




## జ్యోతి స్కూల్ ప్రిన్సిపాల్‌కు ఆచార్య దేవోభవ పురస్కారం

వార్త 8లో

## ఎమ్మెల్యే గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అనిల్ కుమార్ యాదవ్

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యుడు, రాష్ట్ర పద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ జన్మదిన సందర్భంగా కరీంనగర్ జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.అనిల్ కుమార్ యాదవ్, బోయినపల్లి వినోద్ కుమార్, ఎరగుడ్ల శ్రీనివాస్ తదితరులు



# దేశ భద్రతకు రాడార్ ఊతం

- నావీ రాడార్ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, సీఎం రేవంత్ రెడ్డి

8లో






## కొండగట్టులో ప్రత్యేక పూజలు.. బాలింగ్ గౌతమ్ గౌడ్

వార్త 8లో

# సన్న, దొడ్డు వడ్లు మిక్స్ చేయొద్దు

## వేర్వేరుగా కోనుగోలు చేయాలి

## కలెక్టర్ నారాయణ రెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్న వడ్లు, దొడ్డు వడ్లు వేరువేరుగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రైతులు సైతం సన్న వడ్లు, దొడ్డు వడ్లను వేరు వేరుగా కేంద్రాలకు తీసుకువచ్చి సహకరించాలని కోరారు.మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1 నుండి చౌక ధర దుకాణాల ద్వారా లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయను న్నట్టు ఇది వరకే ప్రకటించిందని, అందువల్ల సన్న వడ్లను ప్రత్యేకంగా కొనుగోలు చేస్తే సన్న బియ్యం పంపిణీ చేసేందుకు అవకాశం ఉంటుందని, దీనివల్ల రైతులకు, కార్డుదారులకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రత్యేకించి రైతులకు లాభం చేకూర్చేందుకు సన్నవడ్లకు రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ను సైతం ప్రకటించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ వానాకాలం పండించిన గ్రేడ్-ఏ ధాన్యానికి 2320/ రూపాయలు, సాధారణ రకానికి 2300/- రూపాయలు క్వింటాలుకు మద్దతు ధరను ప్రభుత్వం ఇస్తున్నదని, సన్నధాన్యానికి మరో 500 రూపాయల బొనస్ ను అదనంగా ఇస్తున్నదని తెలిపారు. అందువల్ల ఎట్టి పరిస్థితులలో దొడ్డు ధాన్యాన్ని సన్న ధాన్యాన్ని మిక్స్ చేయవద్దని చెప్పారు. సన్నధాన్యంలో సైతం వెరైటీ వారిగా రైస్ మిల్లులకు పంపించి సన్నబియ్యాన్ని పొందినట్లయితే సన్న బియ్యం తినే అందరికీ మేలు జరుగుతుందని అన్నారు. రైతులు ప్రైవేటు మిల్లర్లకు ధాన్యాన్ని అమ్మకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ఇంకా నెలరోజుల పాటు వర్షాలు వచ్చేందుకు అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో వర్షానికి ధాన్యం తడవకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా ఎప్పుడు కొన్న ధాన్యం అప్పుడే మిల్లులకు పంపించే విధంగా లారీలు ,హమాలీలు, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, తూకం వేసే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు అన్ని సిద్ధంగా ఉంచాలని అన్నారు. తేమ శాతం 17 కన్నాతక్కువ ఉన్న వాటిని అదే రోజు సాయంత్రంలోగా కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని





,కొనుగోలు చేసిన ధాన్యానికి తక్షణమే చెల్లింపులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో తిప్పర్తి ధాన్యం కొనుగోలు సెంటర్ కు ప్రత్యేక స్థానం ఉందని, గతంలో సైతం పెద్ద ఎత్తున ఇక్కడి నుండి ధాన్యం కొన్నట్టు తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో 375 ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేస్తున్నామని, గతం కంటే 100 కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటు చేస్తున్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి గ్రామం నుండి దాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,తదితరులు మాట్లాడారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ ,పి ఏ సి ఎస్ చైర్మన్ సంపత్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి రామిరెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డిసిఒ ,ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పక్కాగా శాంతి భద్రతల పరిరక్షణ

## పటాన్ చెర్వు డియస్పి కార్యాలయం తనిఖీ

## జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ .

**సంగారెడ్డి, అక్టోబర్ 15 అక్షిత బ్యూరో:**

వార్షిక తనిఖీలలో భాగంగా పటాన్ చెర్వు డియస్పి కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం డియస్పి కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులను చెక్ చేస్తూ, తగు సలహాలు సూచనలు చేశారు. డౌరీ డెత్, ఎస్సి,ఎస్టీ వంటి సున్నిత కేసులను ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు నూతన చట్టాల ప్రకారం తగు జాగ్రత్తలను పాటించి నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. అదే విధంగా గ్రేవ్ కేసులలో ఇన్స్పెక్టర్లకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని, వివిధ కేసులలో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ను త్వరితగతిన పూర్తి చేసే విధంగా యస్ హెచ్ఒలకు గైడ్ చేయాలని డియస్పికి సూచించారు. పటాన్ చెర్వు సబ్-డివిజన్ హైదరాబాద్ పరివాహక ప్రాంతం కావున ఎక్కువగా సాఫ్ట్ వేర్ ఉద్యోగులు, అధిక పరిశ్రమలు ఉండటంతో ఉపాధి కోసం వచ్చే లేబర్ తో పాటు తరుచూ ఉద్యోగుల తాకిడి వలన అధిక ట్రాఫిక్ సమస్య ఉంటుందని, ఈ సమస్యనుఅధిగమించడానికి ట్రాఫిక్ ఎంఫోర్స్మెంట్ చేయాలని, తరుచూ వెహికల్ చెకింగ్ చేయాలని, నాకాబంది వంటి స్పెషల్ డ్రైవ్స్ చేపట్టి అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం ద్వారా వివిధ రకాల నేరాలను నియంత్రించవచ్చు అన్నారు. జిల్లాలో నిషేదిత గుట్కా, పాన్ మసాలా, సిగరెట్ అమ్మకాలు, అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ఉక్కు పాదం మోపాలన్నారు. జిల్లా సరిహద్దులలో, హైవే లపై హై-రెసల్యూషన్ సిసి కెమెరాలను ఏర్పాటు చేయించాలని, సిసి కెమెరాల ప్రాధాన్యతను పట్టణ ప్రజలకు వివరిస్తూ పలు ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న నాన్ బేలబుల్ కేసులను ఛేదించడానికి సబ్-డివిజన్ స్థాయిలో స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి ఎన్. బి. డబ్ల్యూ ఏక్సిక్యూట్ అయ్యేవిధంగా చూడాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్ మోసాలు, భూ సంబంధిత చీటింగ్స్, నూతన చట్టాల గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, పటాన్ చెర్వు ఇన్స్పెక్టర్స్ ప్రవీణ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కవితా రచన పోటీలు

**నల్గొండ అక్షిత ప్రతినిధి**

తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో డిగ్రీ, పిజి విద్యార్థులతో పాటు 25 సంవత్సరాల లోపు గల యువతీ యువకులకు కవితారచన పోటీ నిర్వహించడం జరుగుతుందని ఆ సంస్థ ఉమ్మడి నల్లగొండ జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, అధ్యక్ష కార్యదర్శులు కుకుడాల గోవర్ధన్, డాక్టర్ మహమ్మద్ హసేన ఒక ప్రకటనలో తెలియజేశారు.తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు. నేటి యువతరంలో సాహిత్య, సాంస్కృతిక విలువల్ని పెంపొందింపజేయాలనే ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సామాజిక పరిస్థితులు, మానవీయ విలువలు, స్నేహం వంటి అంశాల పైన రాసే కవితలకు ప్రాధాన్యం ఉంటుంది. కవితా రచన పోటీలో పాల్గొనేవారు తమ స్వీయ కవితల్ని ఈ నెల 20 లోపు 9848228004 మొబైల్ నెంబర్ కు వాట్సప్ చేయగలరు. విజేతలైన వారికి నవంబర్ 3న నల్లగొండలో జరిగే కార్యక్రమంలో బహుమతి ప్రదానం చేయడం జరుగుతుంది. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రాలను అందజేయడం జరుగుతుందని అన్నారు.

# పోలీసు ఉద్యోగస్తుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి.. బీసీ నేత లింగంగౌడ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

శాంతిభద్రతలు కాపాడడం కోసం రేయింబవళ్ళు తమ కుటుంబాలను వదిలి పండుగ సెలవు దినం అనేవి లేకుండా విధులు నిర్వహిస్తున్న పోలీసు ఉద్యోగస్తుల పెండింగ్లో ఉన్నటువంటి బిల్లులన్నీ దాదాపు రెండు సంవత్సరాలుగా (15 టిఏలు, 5 డిఏలు పిఆర్సి, ఏరియర్స్, వైద్య బిల్లులు మొదలగు) పెండింగ్లో ఉన్నాయి అని ఒక్కో పోలీస్ కు రెండు లక్షల నుంచి మూడు లక్షల వరకు బకాయిలు పెండింగ్లో ఉన్నందున ఆ యొక్క బిల్లులన్ని విడుదల చేయాలని మంగళ వారం సచివాలయంలోని ఆర్థికశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణ రావుని కలిసి వినతి పత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా



ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఆరోగ్య భద్రత కార్డు ఉందని ప్రైవేట్ ఆసుపత్రులకు వెళితే ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు నిరాకరిస్తున్నాయని అన్నారు. పెండింగ్ బిల్లుల బకాయిలు విడుదల చేయకపోవడం వల్లనే ఈ యొక్క హాస్పటల్ నిరాకరిస్తున్నాయని సందర్భంగా ఆయన పేర్కొన్నారు. వేంటనే అన్ని రకాల బిల్లులు విడుదల చేయాలని లింగంగౌడ్ కోరారు.

# నీలి విప్లవం ద్వారా మత్స్యకారుల ఆదాయం పెంపు

## -రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



నీలి విప్లవం ద్వారా మత్స్యకారుల ఆదాయం పెరుగుతుందని ఆ దిశగా ప్రభుత్వం నీటి వనరులలో ఉచితంగా చేప పిల్లలు విడుదల చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం మంత్రి ఖమ్మం అర్బన్ మండలం బల్లేపల్లిలో పర్యటించి రాయనిచెరువులో 26 వేల చేప పిల్లలను విడుదల చేసారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మత్స్యకారులు సంతోషంగా ఉండాలనే ఉద్దేశ్యంతో వారికి జీవనోపాధి కల్పించడం కోసం ప్రభుత్వం నీటి వనరులలో ఉచితంగా చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమం చేపట్టిందని అన్నారు.ఖమ్మం జిల్లాకు సంబంధించి 212 మత్స్యకార సహకార సంఘాలు 16 వేల మంది సభ్యులు ఉన్నారని వీరందరికీ ఉపయోగపడే విధంగా 300 పైగా చెరువులలో సుమారు 60 లక్షల చేప పిల్లలు ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు.మన జిల్లా మొత్తం దాదాపు 150 కోట్ల చేపల వ్యాపారం గత కొన్ని సంవత్సరాలుగా జరిగినట్లు అధికారులు చెబుతున్నారని ఇది చాలా సంతోషకరమని అన్నారు. గతంలో మనం ఆంధ్ర వెస్ట్ బెంగాల్ నుంచి చేపలు తెచ్చుకునే వారమని ఇప్పుడు మన చేపల కోసం ఇతర ప్రాంతాల ప్రజలు వస్తున్నారని మంత్రి తెలిపారు. మన దగ్గర నీలి విప్లవం రావాలని ఇతర రాష్ట్రాలకు మన చేపలను ఎగుమతి చేయాలని చేపల మార్కెటింగ్ కు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. చేపలు వాసన రాకుండా ఖరాబు కాకుండా వాహనాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.జిల్లాలో ఉన్న చెరువులను వచ్చే వేసవి కాలం కొలిచి ఆక్రమణలు జరగకుండా ట్రెంచ్ కొట్టించాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు.రైతులంతా ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయాలని 3 సంవత్సరాల వరకు అంతర్ పంటల ద్వారా ఆదాయం వస్తుందని ప్రతి ఎకరానికి ప్రభుత్వం తరపున 50 వేల రూపాయల సబ్సిడీ అందిస్తామని అన్నారు.ఒక్క పంట వేస్తే మన ఖర్చులకు నేడు సరిపోవడం లేదని మంచి లాభదాయక పంటలను సాగు చేయాలని మంత్రి రైతులకు సూచించారు. మన పిల్లలకు మనం తప్పనిసరిగా చదివించాలని అదే పిల్లలను గొప్ప స్థాయికి చేరుస్తుందని అన్నారు. పిల్లలపై ఎప్పుడూ ఒక కన్ను వేసి ఉంచాలని వాళ్లు ఏం చేస్తున్నారు గమనించాలని గంజాయి వంటి చెడు అలవాట్ల బారిన పడకుండా కాపాడుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ ఖమ్మం అర్బన్ తహసీల్దార్ వి రవి కుమార్ ఇన్చార్జి జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్ ప్రజా ప్రతినిధులు మత్స్య సంఘం ప్రతినిధులు మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# దుండగుల పై క్రిమినల్ కేసు లు నమోదు చేయాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**



మహాత్మా జ్యోతి భా పూలే విగ్రహం ను దుండగులు ద్వంసం చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు కల్లూరి పవన్ డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా పవన్ మాట్లాడుతూ వరంగల్ దేశాపేట లో మహాత్మా జ్యోతి భా పూలే విగ్రహం ను ద్వాంసం చేయడం నిజంగా సిగ్గు చేటు అన్నారు. ద్వాంసం జరిగిన చోట మల్ల మహాత్మా జ్యోతి భా పూలే విగ్రహం ను ప్రతిష్ట చేసిన వరంగల్ పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# డిగ్రీ అధ్యాపకులు నిరసన ర్యాలి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లాలో డిగ్రీ అధ్యాపకుల నిరావధిక బంద్ లో భాగంగా రెండవ రోజు కళాశాల నుండి చౌరస్తా వరకి శాంతియుత ర్యాలి ద్వారా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మూడు సంవత్సరాల నుండి ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడంతో కళాశాల నిర్వహణ భారంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నమన్నారు. జీతాలు ఇవ్వలేక బిల్డింగ్ రెంట్ లు కట్టలేక అప్పులు తీసుకోవచ్చి వాటికి ఇంట్రస్ట్... కట్టలేకపోతునామన్నారు. తప్పని పరిస్థితుల్లో కళాశాలలు మూసివేసి రొడ్డక్కెలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ స్పందించి వెంటనే ఫీజు రిమెంబర్స్ మెంట్ విడుదల చేయాలని కోరారు.



# ఉపాధ్యాయ ఓటర్ నమోదుకు పి ఆర్ టి యు ప్రచారం

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**



వరంగల్ ,ఖమ్మం ,నల్లగొండ శాసన మండలి ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల లో భాగంగా పి ఆర్ టి యు అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి కి మద్దతుగా మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఓట్లను నమోదు చేసుకోవాలని ఓటర్ పాములను అందజేసి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు శ్రీ ఫణి కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు హక్కుల సాధన కోసం పిఆర్టియు అభ్యర్థిని గెలిపించే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మునుగోడు మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కత్తుల రవీందర్, పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జాన్ రెడ్డి ,మాజీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు సుంకరి బిక్షం గౌడ్, మండల అధ్యక్షులు యూసుఫ్ పాషా, అన్నపురెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వాసి ఆత్మీయంగా జీవించాలి

## పాస్టర్ రాజా హేబేల్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



ప్రతి విశ్వాసి నిజమైన భక్తి జీవితాన్ని కల్గి ఉండి ఆత్మీయంగా వృద్ధి చెందాలని పాస్టర్ రాజా హేబెల్ సూచించారు. మంగళవారం మిర్యాలగూడ మండలం కిష్టాపురంలోని నూతన యెరూషలేము ప్రార్థన మందిర 6వ వార్షికోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. స్థానిక సేవకులు పాస్టర్ మైఖేల్ రాజు అధ్యక్షతన ఘన%శీ%గా జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ క్రైస్తవులను ఉద్దేశించి ...విశ్వాసి జీవితములో దేవునికి దగ్గరగా ఉండాలని, నిజమైన భక్తి జీవితాన్ని కలిగి పరిశుద్ధ%శీ%గా జీవించాలన్నారు. అనంతరం సంధ్య ప్రసన్న మాట్లాడుతూ సంఘంలో అనేకమంది నిరుపేద విద్యార్థులకు తాము సహకారిగా నిలుస్తున్నామని తెలిపారు. అదేవిధంగా సంఘంలోని సభ్యులందరూ ఒకే కుటుంబంలోని సభ్యుల వలె ఐకమత్యంగా ఉంటామని తెలిపారు. అనంతరం సంఘ అబివృద్ధి వార్షిక నివేదికను అందించారు. ఈ వార్షికోత్సవ కూడికలో పట్టణంలోని వివిధ సంఘాలకు చెందిన దైవజనులు, సంఘ పెద్దలు, స్థానిక సంఘ పెద్దలు వడ్డే ప్రసన్న కుమార్, వల్లపుదాసు జయరాజు, వడ్డే దయానంద్, సంఘస్తులు పాల్గొన్నారు.



# మహిళ కడుపులో ఐదు కిలోల కంతి...

## ఆపరేషన్ చేసి తొలగించిన జనరల్ సర్జన్ డాక్టర్ రాజమౌళి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





జనగామ జిల్లా కొడకండ్ల మండలం, గ్రామం మొండ్రాయికి చెందిన ఇటుకల తబిత (వయస్సు47). థామస్ భార్య గత కొంతకాలంగా అనారోగ్యముతో బాధపడుతూ... రవళి నర్సింగ్ హెూమ్ హాస్పిటల్ కి వచ్చి వైద్య పరీక్షల కోసం డాక్టర్ ని సంప్రదించగా వెంటనే పేషెంట్స్ దగ్గరికి వెళ్లి చూసి రక్త పరీక్షలు , స్కానింగ్లు, ఎక్స్ రేలు , ఈసీజీలు కావలసిన అన్ని దగ్గర ఉండి... పరీక్షలు చేయించి స్కానింగ్ ప్రకారము కడుపులో కంతి ఉందని, కుటుంబ సభ్యులకు తెలిపారు. వెంటనే ఆపరేషన్ చేయించుకోవాలని డాక్టర్ చెప్పడం జరిగింది... లేనియెడల ప్రాణానికి హాని ఉంటుందని. కుటుంబ సభ్యులకు తెలపడంతో అన్ని విధాల ఆపరేషన్ చేసుకోవడానికి ఒప్పుకున్నారు. రవళి నర్సింగ్ హెూమ్ హాస్పటల్లో ఉదయం 8 గంటల ప్రాంతాన ఆపరేషన్ చేసి కడుపులో ఉన్న కంతిని బయటికి చేశారని డాక్టర్ తెలిపారు. దాదాపు బరువు 5కిలోల 100 గ్రాములు ఉందని, డాక్టర్ రఘు అనస్తిసియా పర్యవేక్షణంలో డాక్టర్ సిహెచ్ రాజమౌళి సర్జన్ ఆపరేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో మోర్తాలా ప్రభాకర్, అల్లిసేరివు శ్రీనివాస్, అల్వాల రమేష్, కుంట మల్లేష్, హాస్పిటల్ స్టాపు, సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యోదయ నిర్మూలానే బిజెపి సిద్ధాంతం

**బిజెపి నేత సాధినేని శ్రీనివాస్ రావు**



**వేములపల్లి అక్షితన్యూస్:**

అంత్యోదయనిర్మూలనేభారతీయజనతాపార్టీమూలసిద్ధాంతమనిబిజెపి రాష్ట్రకార్యవర్గభ్యుడు సాధినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారంవేములపల్లి మండలంశెట్టిపాలెం గ్రామంలోనిర్వహించినభారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అయన పాల్గొని ఇంటింటికి తిరుగుతూబిజెపిసభ్యత్వ నమోదుచేయించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడు తూ దేశంలో పేదరిక నిర్మూలన సమగ్రాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందన్నారు. గత 10ఏళ్ల కాలంలో ప్రధానినరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వంచేసిన అభివృద్ధి సాధించినవిజయాలేనిదర్శనమన్నారు. అంత్యోదయ నీర్మూలన బిజెపిమూ లసిద్ధాంతగా భావించి అట్టడుగు వర్గాల పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే అంత్యోదయ సిద్ధాంతం అని అయన అన్నారు. దేశానికి మూలాధారమైన సనాతన ధర్మ రక్షణకు బిజెపి కట్టుబడి ఉండిఅయోధ్యలోరామమందిర నిర్మాణాన్ని ప్రారంభించి ప్రశాంతవాతావరణం లో పూర్తి చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి అభివృద్ధి, సంక్షేమ పథకం లోను పేదమధ్యతరగతి పేదలకు పెద్దపీట వేసిన విషయం ప్రజలందరికీ స్పష్టంగాతెలిసిందన్నారు. దేశఅభివృద్ధి కోసం పాటుపడే భారతీయ జనతా పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాలని, బిజెపి కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కోసంసైనికులగాపనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మిర్యాలగూడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బంటు సైదులు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్, బిజెపి మండల కార్యదర్శి పెదమాం ప్రసాద్, నరేష్, బూత్ అధ్యక్షులు ఆలకుంట్ల మహేష్, ఈట మహేష్, మాజీ వార్డు సభ్యులు వెంకటేశ్వర్లు దుండిగల ప్రశాంత్, సతీష్, చరణ్ మహేష్, మధు, తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద డాక్టర్ చదువుకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహకారం

**రాయపర్తి అక్షిత ప్రతినిది**



మండలంలోని బూరాన్ పల్లి గ్రామానికి చెందిన రమ్య ఇటీవల నిర్వహించిన ఎంబీబీఎస్ ఎంట్రన్స్ పరీక్షలో సీటు సాధించింది కానీ ఆమె పేదరికం చదువుకు ఆటంకంగా మారింది. ఫీజు కట్టుకోలేని స్థితిలో ఉన్నటువంటి ఆమె తండ్రి ఎల్లయ్య ఆర్థిక పరిస్థితిని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ఎస్టి సెల్ ఉపాధ్యక్షుడు రాథోడ్ సురేంద్రనాయక్ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాసరెడ్డికి రమ్య గురించి వివరించగా వెంటనే స్పందించిన శ్రీనివాస్ రెడ్డి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించి రమ్య కుటుంబానికి భరోసా కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సురేందర్ నాయక్ నిరుపేద కుటుంబం నుండి ఎంబిబిఎస్ సీటు సాధించిన రమ్యకు శుభాకాంక్షలు తెలియచేసారు. రాయపర్తి మండలంలో చదువులో ముందుండి ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఆదుకుంటామని తెలియజేయడం జరిగింది. రమ్య ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులకు చైర్మన్ శ్రీనివాసరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సోమయ్య బురాన్ పల్లి గ్రామానికి చెందినటువంటి గ్రామ పెద్దలు మరియు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ కార్యకర్తలు వల్లాల సుధాకర్ ,ఈశుబు, యాకూబ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు పూర్వ విద్యార్థుల విరాళం

**చేర్యాల అక్టోబర్ 15 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని నాగపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (1988-89) బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు సుమారు 25 వేల రూపాయల విలువగల అహుజా మైక్ సెట్ ను, హై స్కూల్ పాఠశాలకు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎల్లికట్టే ఐలయ్య, మరియు ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు చిర్రా యాదగిరి, బి లక్ష్మణ్, పి శ్రీనివాస్, గొట్టం తిరుపతిరెడ్డి, ఎస్ డి మహబూబ్, డి చంద్రశేఖర్ రెడ్డి, సిహెచ్ వెంకయ్య, మోకు కనకయ్య, జంబుల సాయి రెడ్డి, ఈ నరసయ్య మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.




# నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం గంగపాలెం గ్రామంలో కోదుమూరు నరసింహారావు-ఆదిలక్ష్మి నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు హాజరై వాణికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోయిన నరసింహారావు ఊటుకూరు సత్యనారాయణ సునీత తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నేత బర్త్ డే హల్ చల్... నేతలపై కేసులు నమోదు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో సోమవారం సాయంత్రం 5.30 గంటల నుండి రాత్రి వరకు బంగారుగడ్డ నుండి రాజీవ్ చౌక్ వరకు కాంగ్రెస్ నేత చిలుకూరు బాలు బర్త్ డే పేరుతో అనుమతి లేని డిజెతో ర్యాలీ హంగామా చేసిన వారిపై టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డకు చెందిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలకృష్ణ తన కార్యకర్తలతో కలిసి తన పుట్టినరోజు వేడుకల కోసం ప్రభుత్వ అధికారుల ఉత్తర్వులను ఉల్లంఘించి, ఎలాంటి అనుమతి లేకుండా ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఒక డీసీఎంలో డీజే బాక్సుల సౌండ్ పెట్టి న్యూసెన్స్ క్రియేట్ చేసిన కారణంగా డీజేను సీజ్ చేశామని పోలీసులు తెలిపారు. అంతే కాకుండా సదరు చిలుకూరి బాలకృష్ణ, నిర్వాహకులపై, డీజే యజమానిపై కేసులు నమోదు చేశామని టూ టౌన్ పోలీసులు తెలిపారు.



# అధిక ధరలకు వ్యతిరేకంగా అక్టోబర్ 17 నుండి 28 వరకు దేశవ్యాప్తంగా జరిగే ఆందోళనను జయప్రదం చేయండి

## సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:

దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న అధిక ధరలకు వ్యతిరేకంగా అక్టోబర్ 17 నుండి 28 వరకు జరిగే దేశవ్యాప్త ఆందోళన జయప్రదం చేయాలని సిపిఐ(ఎం ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిపిలుపునిచ్చారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఐ(ఎం ) సూర్యాపేట జిల్లా కార్యదర్శి వర్గం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం గోరంగా వైఫైల్యం చెందిందని విమర్శించారు. పెరిగిన ధరలతోపేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ ఆహార సంస్థలో మొలుగుతున్న బియ్యం, గోధుమలు తదితర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. బ్లాక్ మార్కెట్ లో నిలువ ఉంచిన నిత్యవసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన



హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతోపేద, మధ్యతరగతి కలగకుండా చూడాలన్నారు. మూసి కాలువపై నివాసముంటున్న పేదలకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసి వారికి ఇల్లు నిర్మించిన తర్వాత పేదల ఇండ్లను కూల్చివేయాలని సూచించారు. రైతు బంధు, రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను పక్కకు పెట్టి ప్రజా ప్రయోజనాలు, అభివృద్ధిపై దృష్టిసారించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ(ఎం ) నిరంతరం కష్టజీవుల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. సిపిఐ (ఎం ) పార్టీ గ్రామస్థాయి నుండి, ఆల్ ఇండియా స్థాయి వరకు మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభల సందర్భంగా లోపాలను సవరించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొని పార్టీ విస్తరణపైదృష్టిపెడుతున్నామన్నారు. ఈ మహాసభల విజయవంతం కై ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. సిపిఐ(ఎం ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సి పి ఐ (ఎం ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నగరపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అచ్యుత్ కుమార్‌కి వరించిన కారు



సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:

దసరా పండుగకు సాధారణంగా అందరు కొత్త వస్తువులు కొనుగోలు చేస్తారు. కానీ వీరికి అదృష్టంను కూడా కలిసి వచ్చింది.సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన వీరాచారి దాబా హెూటల్ నిర్వాహకులు అచ్యుత్ కుమార్ ఉషా దంపతులు తమ కూతురు ఆద్యకి దసరా పండుగ కోసం వస్త్రాలను కొనుగోలు చేసేందుకు జిల్లా కేంద్రం లోని సీఎంఆర్ షాపింగ్ మాల్ కి వెళ్లి వస్త్రాలను కొనుగోలు చేశారు. ఐతే సీఎంఆర్ వారు కొనుగోలు చేసిన అందరికి కూపన్లు ఇచ్చారు. దసరా పండుగ సందర్బంగా కూపన్లు డబ్బాలో వేసిన వారికి మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ చేతుల మీదుగా లాటరీ తీయగా అచ్యుత్ కుమార్ పేరు మీద నాలుగు లక్షల ముప్పైఐదు వేల విలువైన మారుతీ ఆల్టో కారు వరించింది. సోమవారం రాత్రి సీఎంఆర్ నిర్వాహకులు కారు తాళంచెవిని అచ్యుత్ కుమార్ కి అందించి అభినందించారు.ఈ సందర్బంగా బంధు, మిత్రులు అచ్యుత్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరాచారి, ఉపేంద్రా చారి, సీఎంఆర్ మేనేజర్ కాశీ విశ్వంత్, సిబ్బంది సతీష్, రాంబాబు, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

## పట్టాబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరో సారి సత్తా చాటాలి.

సంగారెడ్డి అక్షిత ప్రతినిధి..

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఏఐసీసీ ఇన్చార్జి దీపా దాస్ మున్షీ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ భవన్ లో ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన నీలం మధసమావేశంలో పాల్గొన్న జిల్లా మంత్రివర్యులు దామోదరరాజా నరసింహ, పొన్నం ప్రభాకర్ , ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ ,ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, డీసీసీ అధ్యక్షులు సంగారెడ్డి - నిర్మల జగ్గా రెడ్డి, సిద్దిపేట-నర్సారెడ్డి ఇంచార్జ్ గజ్వేల్, మెదక్-ఆంజనేయులు గౌడ్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, నియోజకవర్గ ఇంచార్జీలు నర్సాపూర్-ఆవుల రాజిరెడ్డి,దుబ్బాక-చెరుకు శ్రీనివాస్ రెడ్డి,సిద్దిపేట-పూజల హరికృష్ణ ఉమ్మడి మెదక్ జిల్లా టీపీసీసీ ఆఫీస్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.త్వరలో గ్రామస్థాయిలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అంతా సిద్ధంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.తొందరలోనే డీసీసీ ల ఆధ్వర్యంలో మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచన.ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి వాడకు అభివృద్ధి లక్ష్యంతో పాలనను కొనసాగిస్తుందన్నారు.రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికె ఐదు గ్యారెంటీలను అమలుచేసి ప్రజలందరికీ అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసంతో ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమ తమ గ్రామాలలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సూచించారు అలాగే తొందరలోనే డీసీసీ అధ్యక్షుల అధ్వర్యంలో ప్రతి మండలం లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో స్థానిక సంస్థల్లో సైతం ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు ప్రజల మద్దతు చూరగోనెల పనిచేయాలని పిలుపునిచ్చారు.



# నిజాయితీతో ప్రజలకు సేవాలందించాలి

వరంగల్, అక్షిత బ్యూరో:

పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులకు నిజాయితీ సేవాలందించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. వార్షిక పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళ వారం దామెర పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ తనిఖీ ల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ అధికారులు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీంచారు.పిదప పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసికెమెరాలు, సన్నిహిత సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు పెండింగ్ లో తీవ్రమైన నేరాల సి. డి ఫైల్స్, స్థిరస్తి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ రికార్డులను తడువుగా తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని, ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని . నిజాయితీ తో పనిచేస్తూ ప్రజలకు సేవలందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతర ముందస్తూ సమాచారాన్ని సేకరించడంతో పాటు పోలీస్ స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలి. కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ,వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు.అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు.ఈ తనిఖీలో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ , పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ ,సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రంజిత్ కుమార్ , ఎస్. ఐ, అశోక్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పచ్చని పల్లెల్లో చిచ్చు పెడుతున్న అంబుజా సిమెంట్



## - సిమెంట్ పరిశ్రమ ఏర్పడితే ప్రజల ప్రాణాలకు ముప్పు
## - ప్రతిఘటించకపోతే భవిష్యత్తు ప్రశ్నార్థకం
## - ఎన్.ఇ.టి ప్రొఫెసర్ రామచంద్రయ్య

**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

ప్రజా ఆరోగ్యాన్ని పర్యావరణాన్ని దెబ్బతీసే సిమెంటు కాలుష్య పరిశ్రమకు రామన్నపేట మండల ప్రాంత ప్రజలు బలికావద్దని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విశ్రాంత ఆచార్యులు ఏ రామచంద్రయ్య పిలుపునిచ్చారు. రామన్నపేటలో నిర్మించ తలపెట్టిన ఆదాని గ్రూపు అంబుజా సిమెంటు పరిశ్రమలు వ్యతిరేకిస్తూ స్థానిక రహదారి బంగ్లాలో అఖిలపక్ష పార్టీలు పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు మండల వ్యాప్తంగా 600 మంది వివిధ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఏ రామచంద్రయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దుమ్ము,దూలీతో పరిసరాలను ప్రభావితం చేస్తూ వాయు, శబ్ద, జల కాలుష్యం చేసి ప్రజా జీవన వ్యవస్థను స్తంభింపజేసే సిమెంటు కాలుష్య పరిశ్రమను ముందుగానే పసిగట్టి రాజకీయాల కతీతంగా పోరాడాలన్నారు. సిమెంట్ లో కలిపే రసాయనాల మూలంగా ప్రజలు ప్రాణాంతక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. పరిశ్రమ ఏర్పడితే అభివృద్ధి జరుగుతుందని ప్రచారం అశాస్త్రీయం మండల ప్రాంత గ్రామాల అభివృద్ధి తిరోగమనంలో ఉంటుంది. పచ్చని పంటల్లో మంటలు పెట్టి భూముల ధరలు తగ్గించే కుట్రకు బలి కావద్దు. అంబుజా సిమెంటు పరిశ్రమ నుంచి విడుదలయ్యే వ్యర్థ రసాయనాలైన జిప్సం, స్లాగ్, క్లింకేర్,బొగ్గు, సల్ఫర్, డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ వంటి ప్రతిరోజు గాలిలో కలవడంతో ప్రాణాంతక ఊపిరితిత్తులు శ్వాసకోశ వ్యాధులు సంభవించే అవకాశం ఉన్నది. చర్మ రోగాలు, గర్భస్రావాలు, చిన్నపిల్లలు ఎదుగుదల లేకపోవడం, కంటి చూపు మందగించడం ,అంగవైకల్యం వంటి వ్యాధులు ప్రబలుతాయి పశు సంపద అయిన గొర్రెలు, మేకలు ,చాపలు మరియు తాటికల్లు పశుగ్రాసం నీరు కలుషితమై గ్రామీణ వృత్తులు దెబ్బతినే ప్రమాదం ఉంది. ప్రజా ఆరోగ్యాన్ని పర్యావరణాన్ని



దెబ్బతీసే కాలుష్య పరిశ్రమకు వ్యతిరేకంగా ముక్తకంఠంగా పోరాడి భవిష్యత్తు తరాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

### ప్రతిఘటించకపోతే భవిష్యత్తు లేదు పట్టణ ప్రాంత అభివృద్ధి రాష్ట్ర కార్యదర్శి డీ.జి నరసింహారావు

ఆదానికి కాలుష్య పరిశ్రమకు వ్యతిరేకంగా ప్రజలు సంఘటితమై ఉద్యమించకుంటే భవిష్యత్ తరాల ప్రశ్నార్థకంగా మారుతాయి. పట్టణ ప్రాంతాల అభివృద్ధి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి నరసింహారావు అన్నారు. సిమెంట్ పరిశ్రమలు నెలకొల్పిన ప్రాంతాల్లో పరిసర గ్రామాలు ఎక్కడ కూడా అభివృద్ధి చెందలేదని ప్రజలు పోరాడకుండా నిర్బంధాలు మోపుతున్నారని దేశాన్ని ప్రభావితం చేసే పెట్టుబడిదారుడు గ్రామీణ ప్రాంతాల్లో చొరబడి విస్తృతపరచుకొని గ్రామాలను స్మశానాలుగా మార్చే ప్రమాదం ఉందని తెలియజేశారు.

### పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణ రోజున వేలాదిగా ప్రజలు తరలాలని అఖిలపక్షం పిలుపు

23న జరిగే ప్రజాభిప్రాయ సేకరణకు జరగకుండా పరిశ్రమ ఏర్పాటు చెయకుండా అన్ని గ్రామాల్లో రాజకీయ పార్టీలు ఐక్యంగా ప్రజలను తరలించాలని తీర్మానించారు. దశలవారీగా పోరాట కార్యాచరణను రూపొందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి,జల్లెల పెంటయ్య, బిఆర్ఎస్ మండల కార్యదర్శి పోచబోయిన మల్లేశం,బీజేపీ మండల అధ్యక్షుడు, పల్లపు దుర్గయ్య,సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ,టిడిపి నాయకులు ఫజల్ బేగ్,డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల నరేందర్,బీఎస్పీ నాయకుడు గూని రాజు,అఖిలపక్షం నాయకులు గంగుల రాజిరెడ్డి,బొడ్డుపల్లి వెంకటేశం ,యండి రెహాన్,జినుకల ప్రభాకర్,చేగురి గణేష్,మహేష్,గోదాసు పృద్విరాజ్,కందుల హనుమంతు,జమీరొద్దీన్,నంద్యాల బిక్షం రెడ్డి,నాగటి ఉపేందర్,సాల్వేరు అశోక్,కడారి స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# ఖమ్మంలో జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి

### -ఖమ్మం ఎంపీ కాంటెస్ట్ అభ్యర్థి, మైనార్టీ నేత మహ్మద్ రసూల్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా కేంద్రంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ జర్నలిస్టుల కోసం 23 ఎకరాలుభూమి కేటాయించినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఖమ్మం జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఉన్నా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడం లేదని ఖమ్మం ఎంపీ కాంటెస్ట్ అభ్యర్థి, మైనార్టీ నేత మహ్మద్ రసూల్ ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్లో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం నిరసన దీక్ష చేస్తున్న సంతోష్ కి సంఘీభావం తెలిపారు. సొసైటీ పేరుతో కాలయాపన చేస్తున్నారని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఖమ్మం జిల్లా కి చెందిన ముగ్గురు మంత్రులు బాధ్యత తీసుకోవాలని దీపావళి లోపు 320 మంది జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏ కార్యక్రమంలో బహుజన ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు మట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పండ్లు పంపిణీ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రభుత్వ ఉన్నత పాఠశాల వడ్డేపల్లి విద్యార్థులకు లయన్స్ క్లబ్ వినూత్న వైస్ ప్రెసిడెంట్ రొండ్ల రాజిరెడ్డి సతీమణి అనిత జన్మదిన%శీ% సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పండ్లు, పెన్నులు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ జయశ్రీ, డేవిడ్ రాజకుమార్ అనిత చింతల సంతోష ప్రధానోపాధ్యాయులు కుంట రవికుమార్,ఉపాధ్యాయులు కందగట్ల సురేష్, నరేందర్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మంద కృష్ణపై నోరు జారిన జ్ఞానసుందర్ క్షమాపణ చెప్పాలి .. బోడ సునీల్ మాదిగ

**శాలిగౌరారం, అక్షిత న్యూస్ :**

దళిత బహుజన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడే ఎంఆర్ పిఎస్ వ్యవస్థపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ పై కాంగ్రెస్ నాయకులు అన్నెపర్తి జ్ఞాన సుందర్ చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని ఎంఆర్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ అన్నారు. మంగళవారం సాయంత్రం సునిల్ విలేఖరుల సమావేశం లో మాట్లాడుతూ మంద కృష్ణ లాంటి గొప్ప నాయకుడిపై ఆరోపణలు చేసే అర్హత జ్ఞాన సుందర్ కు లేదని, వీధి రౌడీల్లా పిచ్చి పట్టిన కుక్కలా విమర్శిస్తే మాదిగలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఇకపై మందకృష్ణ ను విమర్శిస్తే నాలుక కోసేస్తామని సునీల్ హెచ్చరించారు.



# సమీక్ష సమావేశం





## భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించాలని వినితి పత్రం

## జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

**వనస్థలిపురం ,అక్షిత ప్రతినిధి**

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శివారు కాలనీలలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో జలమండలి కార్యాలయానికి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అందరితో కలిసి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి తో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శివారు కాలనీలలో అతి త్వరలోనే భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించక పోతే కాలనీ సభ్యులందరికీ కలిసి నిరాహార దీక్ష చేసే విధంగా చర్యలు చేపడతామని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజగోపాల్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నందకిషోర్, చిత్రంజన్, శ్రీశైలం, సత్యనారాయణ, యాదిరెడ్డి, రమేష్ కుమార్, రాజు గౌడ్, పాండురంగారెడ్డి, యాదయ్య, శశికాంత్, మాజీ అధ్యక్షులు సంజీవరెడ్డి, రవికుమార్, సుదర్శన్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, నారాయణ, దేవేందర్,శర్మ, వెంకటేష్, మరియు కాలనీ సంక్షేమ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూకల నరేష్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు - మాజీ ఎంపీ నామ

### -నూకల నరేష్ రెడ్డి గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తి

### -నూకల నరేష్ రెడ్డి కి ఘన నివాళులు అర్పించిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమయ గూడెం గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు నూకల నరేష్ రెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. మంగళవారం నాడు దశ దిన కర్మ సందర్భంగా గ్రామం లో జరిగిన సంస్మరణ సభలో బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్షనేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ మాట్లాడుతూ తన తండ్రి నామ ముత్తయ్య నుండి నూకల రామచంద్రారెడ్డి కుటుంబంతో ఏర్పడిన అనుబంధం తర్వాత రామ్ సహాయం సురేందర్ రెడ్డి మరియు నూకల నరేష్ రెడ్డి కుటుంబాలతో కొనసాగిందని చెప్పారు. రాజకీయాల్లో వచ్చిన తర్వాత తెలుగు దేశం పార్టీ లో ఆ తర్వాత టీఆర్ఎస్ పార్టీలోకి చేరిన నూకల నరేష్ రెడ్డి ఆ పార్టీల్లో అభివృద్ధి కోసం క్రియాశీలకంగా పని చేశారని వివరించారు. నరేష్ రెడ్డి మరణానికి పది రోజుల ముందు ఆయన హైదరాబాద్‌లో నామ ఇంటికి వచ్చి దాదాపు రెండు గంటల పాటు పలు విషయాలపై చర్చించిన విషయాని ఈ సందర్భంగా నామ గుర్తుచేసుకున్నారు. నరేష్ రెడ్డి వ్యక్తిత్వం గొప్పదని దేవుడు మంచి వాళ్లను ముందుగా తీసుకెళ్తాడని అనే సామెత చందంగా నూకల నరేష్ రెడ్డి ని మన నుండి దూరం అవడం చాలా బాధాకరమన్నారు. ఇలా జరుగుతుందని ఎప్పుడు అనుకోలేదని నామ ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి తుమ్మల చెప్పినట్లు నరేష్ రెడ్డి పదవి లేకపోయినా ప్రజల అభిమానాన్ని పొందారని ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం కోసమే తపించేవారని పేర్కొన్నారు. పార్టీలో ఉండగా ఆయనకు పదవి ఇవ్వడానికి తాము చేసిన ప్రయత్నాలను గుర్తుచేసుకున్నారు. నరేష్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నామ భగవంతుడ్ని ప్రార్థించారు. నామ వెంట మొండితోక జయకర్ రావూరి శ్రీనివాసరావు బాణాల వెంకటేశ్వరరావు రంగిశెట్టి కోటేశ్వరరావు వాసిరెడ్డి నాగేశ్వరరావు కనుమూరి వెంకటేశ్వరరావు కర్నాటి శ్రీను కొటారి రాఘవరావు అబ్బూరి రామన్ నామ సేవా సమితి సభ్యులు పాల్వంచ రాజేష్ తాళ్లూరి హరీష్ బాబు కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు.



# బ్యాగును అప్పగించి నిజాయితీని చాటుకున్న పోలీసులు



**చేర్యాల అక్టోబర్ 15 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పోలీస్ స్టేషన్ కు చెందిన బ్లూ కోర్ట్ డ్యూటీ లో ఉన్న సిహెచ్. సుభాష్, ఆర్. రవి కానిస్టేబుల్ లకు సోమవారం రోజున సాయంత్రం 7 గంటలకు చేర్యాల బస్టాండ్ లో హ్యాండ్ బ్యాగ్ దొరికినది. బ్యాగులో 3000/- నగదు మరియు రెండు సెల్ ఫోన్లు ఉన్నాయి. వెంటనే బాధితులు ఖమ్మం పట్టణానికి చెందిన మురారి, రవి గా గుర్తించి, మంగళవారం పోలీస్ స్టేషన్ లో బ్యాగు పోగొట్టుకున్న వారికి హ్యాండ్ బ్యాగ్, 3000/- నగదు, మరియు రెండు సెల్ ఫోన్లను తిరిగి అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

# బాణసంచా దుకాణాల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి- ఖమ్మం పోలీస్ కమిషనర్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాలో బాణసంచా దుకాణాలు పెట్టుకోదలచిన వ్యాపారులు అక్టోబర్ 25 తేది సాయంత్రం లోపు పోలీస్ కమిషనర్ కార్యాలయానికి సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. పోలీస్ శాఖ నగర పాలక శాఖ అగ్నిమాపక శాఖలు నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ధరఖాస్తుతో పాటు ఏఈ -5 ఫామ్ సెల్ఫ్ అఫిడవిట్ చలానా రిసీప్ట్ ఆధార్ కార్డ్ ఫోటో జతపరచి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అందజేయాలి. అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణసంచా విక్రయదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.



# దేశ భద్రతకు రాడార్ ఊతం





## నావీ రాడార్ ప్రాజెక్ట్‌కు శంకు స్థాపన

## కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, సీఎం రేవంత్ రెడ్డి

**వికారాబాద్, అక్షిత బ్యూరో :**

పూడూర్ మండలం దామగుండంలో నూతనంగా ఏర్పాటు చేసే నేవీ రాడార్? ప్రాజెక్టు పనులకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్? నాథ్? సింగ్? శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండా సురేఖ , ఎంపీలు కొండా విశ్వేశ్వరరెడ్డి, డికె అరుణ, శాసనసభ్యులు రాంమోహన్ రెడ్డి, కాలే యాదయ్య, బి మనోహర్ రెడ్డి, నేవీ ఉన్నతాధికారులు, జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు. ముందుగా హైదరాబాద్ నుండి రోడ్డు మార్గం ద్వారా దామగుండం శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులకు జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి స్వాగతం పలికిన స్పీకర్ ప్రసాద్ కుమార్ జిల్లాకు విచ్చేసిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాద్ సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సభా వేదికపై శాలువాతో సన్మానించిన సభాపతి ప్రసాద్ కుమార్ ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మెమెంటో బహుకరించిన నేవీ అధికారులు. ఈ కార్యక్రమం అనంతరం వికారాబాద్ కలెక్టరేట్ లోని హెలిప్యాడ్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి హెలికాప్టర్ లో హైదరాబాద్ బయలుదేరిన అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ తో పాటు జిల్లా ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వివాదాలకు తావివ్వకుండా కమిటీలు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని 48 వార్డు కమిటీలు సజావుగా ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కోరారు. మంగళవారం స్థానిక మున్సిపల్ మీటింగ్ హాలులో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో భార్గవ్ మాట్లాడుతూ ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా కమిటీలు ఏర్పాటు చేయాలని కౌన్సిలర్లను కోరారు. కమిటీకి వార్డు కౌన్సిలర్ చైర్మన్గా, వార్డు ఆఫీసర్ కన్వీనర్ గా, స్వయం సహాయక సంఘాల నుండి ఇద్దరు, ఒక ఎస్సి, ఎస్టీ, బిసి, ముగ్గురు సాధారణ సభ్యులను నియమించాలని కమిషనర్ ఎండీ.యూసుఫ్ కోరారు. కమిటీల ఏర్పాటు వెంటనే పూర్తి చేసి తనకు సమర్పించాలని ఆయన కోరారు.

# బిజెపి సభ్యత్వాలు అందజేస్తున్న రాష్ట్ర నాయకురాలు అనూష

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణ పరిధిలోనిబాలాజీ నగర్ 7, 8 వార్డులలో.. ఎస్టీ సెల్ టౌన్ అధ్యక్షుడు బరమావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి అనూష ,జిల్లా హిందువాణి అధ్యక్షురాలు బి సీతా, బిజెపి టౌన్ అధ్యక్షులు సాతులూరు హనుమంతరావు సభ్యత్వాలు అందజేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ గిరిజన పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని గిరిజనుల యూనివర్సిటీ గిరిజన జాతి ముద్దుబిడ్డ ద్రౌపతి ముర్మా ను రాష్ట్రపతిగా నియమించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నూనె సులోచన . కన్వీనర్ బొలిశెట్టి కృష్ణయ్య, కోదాడ బిజెపి టౌన్ నాయకులు జల్లా జనార్ధన్ , బి నాయక్. భాగ్యరాజు గౌడ్. సాయి శర్మ తదితరులు పాల్గొన్నారు,

# జ్యోతి స్కూల్ ప్రిన్సిపాల్ కు ఆచార్య దేవోభవ పురస్కారం

, శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి: విద్యార్థుల సర్వదోముకికి విశేష కృషి చేస్తున్న బి. హెచ్. ఈ. ఎల్ టౌన్ షిప్ లోని జ్యోతి విద్యాలయ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరికి లీడ్ ఇండియా తెలంగాణ ఏంటర్ప్రెనుయర్స్ అసోసియేషన్ వారు ఆచార్య దేవోభవ పురస్కారం తో సత్కరించారు. రవీంద్ర భారతి లో జరిగిన ఓ కార్యక్రమంలో నిర్వాహకులు ఈ అవార్డును ఆమెకు అందజేశారు. ఎన్నో సంవత్సరాలనుండి జ్యోతి విద్యాలయలో టీచర్ గా పని చేసి బెస్ట్ టీచర్ అవార్డు అందుకొని అనంతరం అదే స్కూల్ కు ప్రిన్సిపాల్ అయి విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చి దిద్దుతు వారి ఎదుగు దలకు పునాధులు వేస్తుంది. ఓ దశలో స్కూల్ మూత పడుతది అనుకునే స్థితికి చేరుకోగా, పూర్వ విద్యార్థుల సహకారం తో స్కూల్ కు పూర్వ వైభవం తీసుకువచ్చారు. అందరి సహకారం తో స్కూల్ ను మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్మ%శీ% తో సి. బి. ఎస్ ఈ సిలబస్ కు మార్చి, దీనదినాభివృద్ధి దిశగా స్కూల్ ను ముందుకు తీసుకెళ్లడం పట్ల పలువురు వక్తలు ఆమెను అభినందించారు. ఆకుటింత దీక్షతో స్కూల్ అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న ఉమా మహేశ్వరీ మరిన్ని అవార్డులు, రివార్డులు ఎందుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే గాంధీ జన్మదిన సందర్భంగా కొండగట్టులో ప్రత్యేక పూజలు.. బాలింగ్ గౌతమ్ గౌడ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజక వర్గాల ప్రజల ఆశాజ్యోతి, నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు, నిలబడ్డ 3 సార్లు ఓటమి ఎరుగని ప్రజా నాయకుడు పి.ఎ.సి చైర్మన్ శేరిలింగంపల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే అరెకెపూడి గాంధీ జన్మదినం సందర్భంగా మంగవారం రోజు కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో హాపిజ్ పెట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ వేదపండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే కి కాసుల గజమాలతో ఘనంగా సన్మానించుకోవడం జరిగింది కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ధరల మోతపై 17 నుండి నిరసన...మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 17 నుండి సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నిత్యావసర వస్తువుల ధరలను వ్యతిరేకంగా పెంచుతూ సామాన్య ప్రజలపై మోయలేని భారం మోపుతుందని ఆరోపించారు. ఒకపక్క నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల మరోపక్క ప్రజలపై పన్నులు వేస్తూ పేద ప్రజలపై మోయలేని ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా, రైతన్న, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని వాటిని నిరసిస్తూ పట్టణ, మండల, జిల్లా కేంద్రాలలో నిరసనలు తెలపనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ప్రజలకు విద్యా వైద్యం అందుబాటులో లేకుండా పోయిందని, రోజు రోజుకు నిరుద్యోగం పెరుగుతుందని, అవినీతికి అంతం లేకుండా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే పాలన సాగిస్తున్నట్లు ఉందని ధ్వజమెత్తారు. ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకొని కాలం గడుపుతూన్నారని రాజకీయ విలువలు పూర్తిగా దిగజారిపోయాయని చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు ప్రోత్సహిస్తూ ప్రజలను పట్టించుకోవడంలేదని వాటిని నిరసిస్తూ ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. త్వరలో మిర్యాలగూడలో జరగబోయే సిపిఎం జిల్లా మహాసభల సందర్భంగా ఈనెల 21న ఆహ్వాన సంఘం సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీష్ చంద్ర, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, వినోద్ నాయక్, శశిధర్రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, ఎస్కే.ఆయూబ్, రేమిడాల పరశురాములు, ఎండి.అంజద్, వరలక్ష్మి, తిరుపతి రామ్మూర్తి, పి.రామ్మూర్తి, పాపానాయక్, దయానంద్, కోటిరెడ్డి, దేశిరం నాయక్, రామారావు, నాగేశ్వర్ నాయక్ పాల్గొన్నారు.

